క్రీడాభివృద్ధికి దాతల సహకారం ప్రశంసనీయం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి క్రీడాభివృద్ధికి దాతలు ముందుకు రావడం ప్రశంసనీయమని పీజీహెచ్‌ఎం మన్మథ కిషోర్ అన్నారు. డాక్టర్ రాజయ్య, చంద్రశేఖర్ ఆచార్య, పూర్వ విద్యార్థి బోనాల ప్రశాంత్ సహకారంతో నారాయణఖేడ్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు రూ.8వేలు విలువగల నాలుగు వాలీబాల్‌లు, క్యారం బోర్డ్, పది చెస్ బోర్డులు, స్కిప్పింగ్ తాళ్లను, 12 టేన్ని కాయిన్స్‌ను బుధవారం అందజేశారు. అదేవిదంగా సంతోష్ సెట్ సహకారంతో మరో వాలీబాల్‌ను అందజేశారు. ఈ విద్యాసంవత్సరం ఎన్నారై సహకారంతో రూ.30 వేల సౌండ్ సిస్టంను మరో ఎన్జీవో సహకారంతో ఆర్థిక అవసరాలు ఉన్న 50 మంది విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు, జ్యామెట్రీ బాక్సులు, డైరీ అందజేసినట్టు హెచ్‌ఎం తెలిపారు. తమ పాఠశాలలో 800 మంది విద్యార్థుల చదువుతున్నారని.. మరింత మంది ముందుకు వచ్చి సహకారం అందించాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజయ్య,చంద్రశేఖర్ ఆచార్య,రాజశేఖర్, సంగ్రామ్ జైపాల్ రెడ్డి, గురునాథ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

గురువారం | 26 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

ఎస్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం



నవతెలంగాణ-మునిపల్లి

స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్‌టీయూ) మునిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్ హాజరై మాట్లాడుతూ.. పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ. వారి సమస్యలు తెలుసుకుంటూ సభ్యత్వం అందిస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం ఎస్‌టీయూ నిరంతరం పోరాడుతూనే ఉన్నదన్నారు. అందులో ఇప్పటివరకు ఎన్నో చారిత్రాత్మక విజయాలను సాధించిందన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు ఎస్‌టీయూ సభ్యతాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులు నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి



- రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్ / సిద్దిపేట

జిల్లా అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధ్యక్షతన బుధవారం జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, మత్స్య, పౌరసరఫరాలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ, అటవీ, వైద్య, ఆరోగ్య, సెట్విన్, విద్యా, విద్యుత్ తదితర శాఖలలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. వివిధ పథకాల ఇంప్లిమెంటేషన్ నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఆధారిత జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం సన్నబియ్యాల వరికి రూ.500 బోనస్ ప్రకటించిందని, పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు నెల రోజులలో అన్ని సౌకర్యాలతో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అర్హత ఉన్న వారందరికీ రూ. 500 సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ అందేలా పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహిళాశక్తి కార్యక్రమం ద్వారా నిర్దేశించిన 14 రకాల యూనిట్ల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు హితోదికంగా లబ్ధి పొందేలా అమలు చేయాలన్నారు. సర్పంచులు లేనందన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు అధిక చొరవ తీసుకొని గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లను చేయాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో ఇప్పుడు ఉన్న డయాలసిస్ బెడ్స్‌ను అవసరమైనంత మేరకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. సెట్విన్ ద్వారా యువతకు మహిళలకు అధికంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని సూచించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రయోజనాలను చేకూర్చే ఫ్యామిలీ కార్డులను లబ్ధిదారులకు అందించనుందని మంత్రి తెలిపారు. ఆరుగ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం శిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ స్థాయిలో సాధ్యమయ్యే పనులను వెంటనే



జిల్లాల్లో చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో చర్చించిన మిగతా పనుల ప్రతిపాదనలు తనకు అందజేయాలన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని, జిల్లాలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్యేలు తన్నీరు హరీశ్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి మున్సిపల్ చైర్మెన్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

- కల్తీ కల్లు దుఖానాలు, రియల్ ఎస్టేట్ మాఫియా, భూ కబ్జా దారులపై కఠిన చర్యలు
- మల్టీ జోన్ 1 ఐ.జి.పి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



ప్రజా సేవ కోసం దక్కిన గొప్ప అవకాశం పోలీసు ఉద్యోగమని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని మల్టీ జోన్ 1 ఐజిపి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని మల్టీ జోన్ 1 ఐ.జి.పి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి బుధవారం సందర్శించారు. మల్టీ జోన్ 1 ఐ.జి.పి ఎస్.చంద్రశేఖర్ రెడ్డికి జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో "సమీక్ష సమావేశం" నిర్వహించారు. మల్టీ జోన్ 1 ఐ.జి.పి ఎస్.చంద్రశేఖర్ రెడ్డికి జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి పిపిటి ప్రెసెంటేషన్ ద్వారా జిల్లా సమగ్ర సమాచారాన్ని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి జిల్లా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెదక్ జిల్లా హైదరాబాద్ నగరానికి సమీపంగా ఉన్నందున గుర్తు తెలియని మృతదేహాలను ఇక్కడ పడవేసే అవకాశం ఉన్నందున జాతీయ రహదారుల వెంట నర్సాపూర్ అటవీ ప్రాంత రహదారుల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని గ్రామాలు, పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసు శాఖ కృషి చేయాలన్నారు. కల్తీ కల్లు దుకాణాలపై నిఘా ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఇంటి స్థలాలు, భూములు కొనుగోలు చేయాలనానరు. అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రియల్ ఎస్టేట్ పేరిట మోసాలకు పాల్పడుతున్నారన్నారు. రియల్ ఎస్టేట్ మాఫియాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్.మహేందర్, డిఎస్పీలు ప్రసన్న కుమార్, వెంకట రెడ్డి, సిఐలు ఎస్.ఐలు పాల్గొన్నారు.

ఆర్టిజన్స్ కన్వర్షన్ చేయాలి

జేఎల్‌ఎం, సబ్ ఇంజినీర్ పోస్టుల భర్తీ నిలిపేయాలి



నవతెలంగాణ-తూప్రాన్

ఆర్టిజెన్స్ కన్వర్షన్ చేసే వరకు జేఎల్‌ఎం సబ్ ఇంజనీర్ పోస్టుల భర్తీ నిలిపి వేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. తూప్రాన్‌లోని పోతురాజుపల్లిలో టీవీఏసి జేఏసీ నాయకులతో కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఆర్టిజన్స్ రెగ్యులరైజేషన్ పేరుతో కాలయాపన చేస్తూ కాలం వెళ్లదీసిందన్నారు. ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను పక్కన పెట్టి జేయల్‌ఎం, సబ్ ఇంజనీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించడం సబబు కాదన్నారు. ఆర్టిజన్ కార్మికులందరికీ కన్వేషన్ చేసి అ తరువాత జేయల్‌ఎం, సబ్ ఇంజనీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. 26వ తేదీన సీయండి కార్యాలయం ముందు చేపట్టే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజ్ కుమార్, టీఎస్‌యుఈఈయు (సిఐటియు) జిల్లా అధ్యక్షులు యం.నర్సింహులు, నాయకులు హన్మంత్, జీవన్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

కోహిర్ తహసీల్ ఎదుట గోటిగార్‌పల్లివాసుల ధర్నా

నవతెలంగాణ-జహీరాబాద్, కోహిర్



భూమికి సంబంధించిన కేసు కోర్టులో ఉండగానే.. ఆ భూమిని ఇతరులకు రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని ప్రశ్నిస్తూ కోహిర్ మండలంలోని గోటిగార్‌పల్లి వాసులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మల్లప్ప, వెంకన్న, మొగులప్ప ముగ్గురు అన్నదమ్ము లకు నరసమ్మ అనే చెల్లె ఉంది. ఆమెకు 20 ఏండ్ల క్రితం వివాహం జరిపించగా.. వివాహనంతరం తమ తండ్రికి సంబంధించిన 18 ఎకరాల భూమిలో తమకు వాటా కావాలని 2009లో ఆమె కోర్టులో కేసు వేసింది. కాగా అందుకు సంబంధించి వారి అన్నలకు ఎవరికి కూడా సమన్లు పంపించలేదు. ఫైనల్‌గా డిగ్రీ కూడా నేటికి కాలేదు. మరోపక్క 2021లో పెద్దన్న మల్లప్ప చనిపోయాడు. ఆయనకు సంబంధించిన భూమి కూడా వారి కుటుంబ సభ్యులకు కాలేదు. కానీ ఇటీవలే ఆ భూమిలో నుంచి ఒక్కొక్కరిది ఎకరా చొప్పున మొత్తంగా మూడు ఎకరాలను నరసమ్మ పేరు మీద తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేశాడు.దాంతో తమకు తెలియకుండా తమ భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారంటూ బాధితులు బుధవారం ఆందోళనకు దిగారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. తహసీల్దార్ వివరణ కోరగా.. కోర్టు ఆర్డర్ ప్రకారమే రిజిస్ట్రేషన్ చేసినట్టు వెల్లడించారు. మాజీ సర్పంచ్ రాచయ్య మాట్లాడుతూ.. భాదిత రైతులకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేసారని, ఇది అన్యాయమన్నారు. ఈ విషయమై తాము కోర్టుకు వెళ్తామన్నారు.

చిట్‌ఫండ్స్ వేధింపులతో అకౌంటెంట్ ఆత్మహత్య



నవతెలంగాణ-వట్‌పల్లి : చిట్ ఫండ్స్ వేధింపులు తాళలేక వారి ఆఫీస్‌లో పనిచేస్తున్న ఓ అకౌంటెంట్ చెరువుకుంటలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని చేవెళ్లలో జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల గ్రామానికి చెందిన చేన్న శివకుమార్(30) కొన్నేండ్ల నుంచి సంగారెడ్డిలోని శ్రీరామ్ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అకౌంటెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఆ ఉద్యోగం కష్టంగా ఉన్నదని.. విధులు నిర్వహించలేనని కంపెనీకి చెప్పినప్పటికీ వాళ్లు బయటికి పంపించలేదు. దాంతో మనస్తాపం చెందిన శివకుమార్ చెరువుకుం టలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నీవు అకౌంటెంట్‌గా పనిస్తున్నప్పుడే లక్ష యాభై వేల చీటింగ్ వచ్చిందని.. దాన్ని చెల్లించిన తర్వాతనే ఉద్యోగం నుండి తప్పుకోవాలి' అని కంపెనీ వారు ఒత్తిడి చేయడంతోనే తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి చెబుతోంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్‌ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలి

కార్మికులకందరికీ దసరా బోనస్ ఇవ్వాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్ష



నవతెలంగాణ-సదాశివపేట

కాంట్రాక్టు, క్యాజువల్, నాన్ పర్మినెంట్ కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని, పెరిగిన ధరలకు అను గుణంగా కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వా లని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు సదాశివపేట క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో సదాశివపేటలోని బ్లాక్ ఆఫీస్ దగ్గర బుధవారం నిరాహార దీక్ష చేశారు. ఈ దీక్షలను బీరం మల్లేశం ప్రారంభించి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సీఐటీయూ కాంట్రాక్ట్ క్యాజువల్ నాన్ పెర్మనెంట్ కార్మికుల సమస్యల పైన క్యాంపెయిన్ నిర్వహిస్తున్నదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, క్యాజువల్, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్, సంవత్సరం ఎంగేజ్ పేర్లతో కార్మికులను పరిశ్రమలలో పనిచేయుచుకుంటూ యజమాన్యాలు శ్రమదోపిడి చేస్తున్నాయన్నారు. ఎంఆర్ఎఫ్, ప్రిన్స్ పైప్,రాణే పరిశ్రమలో కార్మికులు అనేక ఏండ్ల నుంచి పనిచేస్తున్నా పర్మినెంట్ చేయడం లేదన్నారు. నెలకు రూ.10 నుంచి 12 వేలు ఇచ్చి యాజమాన్యాలు చేతుల దులుపుకుంటున్నాయన్నారు. ఈ పరిశ్రమల్లో కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ లేవన్నారు. దసరాకు బోనస్ ఇవ్వాలని చట్టం చెపుతున్నా.. ఈ పరిశ్రమల్లో ఇవ్వడం లేదన్నారు. ఎవరైనా కార్మికుడు సమస్యల మీద అడుగుతే మరుసటి రోజే డ్యూటీ నుంచి తొలగిస్తున్నారన్నారు. దసరా లోపు అన్ని పరిశ్రమల్లో కార్మికులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షల సందర్భంగా ప్రభుత్వం కార్మికుల గురించి ఆలోచించాలని.. లేని యెడల ఈనెల 28న సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ నిరాహార దీక్షలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ సిఐటియు నాయకులు కే శ్రీనివాస్, సిహెచ్ మహేష్, వరప్రసాద్, నీల మల్లేశం, నాగరాజు , ఎన్ శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, విజయ్ చందర్, భాస్కర్, ఏసబ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వేతన ఒప్పందాలు సీఐటీయూకే సాధ్యం



నవతెలంగాణ-పటాన్‌చెరు

పరిశ్రమల్లో కార్మికుల పక్షాన నిలుస్తూ వారికి మెరుగైన వేతన ఒప్పందాలు చేయడం సీఐటీయూకే సాధ్యమని వాగ్వాల్స్ యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య అన్నారు. పటాన్‌చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో గల వాగ్వాల్స్ పరిశ్రమలో డీసీఎల్ రవీందర్ రెడ్డి, పరిశ్రమ జీఎం సునీల్ అగర్వాల్, యూనియన్ అధ్యక్షులు కే.రాజయ్య, యూనియన్ నాయకుల సమక్షంలో వేతన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ.. మూడేండ్ల పీరియడ్‌కు గాను కార్మికులకు రూ.7వేల చారిత్రాత్మక వేతన ఒప్పందం జరిగినట్టు చెప్పారు. కొత్తగా.. సంవత్సరానికి ఒక టీ షర్టుతో పాటు వంద రూపాయలు స్టిచ్చింగ్ చార్జెస్, వంద రూపాయలు పెరిగినట్లు, ఎమర్జెన్సీ ఫండ్ రూ.20వేలు, 4 వేలు విలువగల గిఫ్ట్, ఫ్యామిలీ డే, ఫ్యామిలీ డే, పవర్ కోటింగ్, బ్లాస్టింగ్ అలవెన్స్ 10 పెంపు, చిల్డ్రన్ మెరిట్ స్కాలర్షిప్ 2500 పెంపు,వీడిఏ 5.25 పైసలు (1982 సిరీస్), ఏరియర్స్ చెల్లిస్తారన్నారు. చట్టపరమైన పాత సౌకర్యాలతో కొనసాగించడంతోపాటు పండుగ, ఎమర్జెన్సీ సందర్భంగా రూ.50వేలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు యజమాన్యం ఒప్పుకోవడం జరిగిందన్నారు.కార్మికులకు మెరుగైన చారిత్రాత్మక వేతన ఒప్పందాలుసీఐటీయూకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ యూనియన్ నాయకులు హఫీజ్, మురళి, రాజు, శ్రీనివాస్, జీఎం సునీల్ అగర్వాల్ డిసిఎల్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఔషధ భద్రత, నియంత్రణా ప్రమాణాల్లో ఫార్మసిస్టులది కీలక పాత్ర



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఔషధ భద్రత, నియంత్రణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చేయ డంలో ఫార్మసిస్టుల కీలక పాత్రను పోషిస్తున్నట్టు ఔషధ నియంత్ర మండలి (ఇండియా) డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ డాక్టర్ ఎం.రాంకిషన్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్‌లో 'ప్రపంచ ఫార్మ సిస్ట్ దినోత్సవం-2024'ను బుధవారం ఘనంగా నిర్వ హించారు. 'ప్రపంచ అవసరాలను తీరుస్తున్న ఫార్మసిస్టులు' అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నిపుణులు పాల్గొని ఫార్మా రంగ అభివృద్ధి. విస్తరణ, ఉపాధి అవకాశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల విజేతలకు బహుమతలను ప్రదానం చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్‌లోని ఔషధ నియంత్ర మండలి (ఇండియా) డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ డాక్టర్ ఎం.రాంకిషన్ మాట్లాడుతూ.. ఔషధ నియంత్రణ మండలి విధులు, పాత్ర, ఔత్సాహిక ఫార్మసిస్టులకు ప్రభుత్వ శాఖలలో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను వివరించారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న బొటానిక్ హెల్త్ కేర్ డైరెక్టర్, పరిశోధనా విభాగాధిపతి డాక్టర్ హెచ్.ఎస్. శివప్రసాద్ మాట్లాడుతూ.. నివారణ ఆరోగ్య సంరక్షణకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని వివరించారు. మనదేశంలో న్యూట్రాస్యూటికల్స్ పెరుగుదల, ఆ రంగ అభివృద్ధి, వినూత్న పరిష్కారాలు, ముఖ్యంగా అమెరికా, దక్షిణ కొరియా వంటి దేశాలలో మన సహజ సిద్ధ ఔషధాలకు పెరుగుతున్న మార్కెట్‌ను వివరించారు. ఔత్సాహికులు క్లినికల్ పరిశోధన లేదా న్యూట్రాస్యూటికల్స్ వంటి రంగాల్లో సొంత కంపెనీలను స్థాపించవచ్చంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. మరో ఆత్మీయ అతిథి, కేర్ టీఆర్యూ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ ప్రియాంక దాస్, రోగి భద్రత, రక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. ముఖ్యంగా ఫార్మకోవిజిలెన్స్, ఫార్మా పరిశ్రమలో కృత్రిమ మేథ, మెషీన్ లెర్నింగ్. వినియోగంతో పాటు ఆ రంగంలోని డ్రగ్ సేఫ్టీ అసోసియేట్, క్లినికల్ రీసెర్చ్ అసోసియేట్, పీవి కంప్లియన్స్ మేనేజర్, అగ్రిగేట్ రిపోర్ట్ రెట్టర్ వంటి పలు కెరీర్ అవకాశాలను ఆమె ఉటంకించారు.తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను స్వాగతించి, సత్కరించారు, ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల క్రియాశీల పాత్రను వివరించారు. ఈ సందర్భంగా ఫార్మసీ అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ 'జీ- ఫార్మ నెక్సస్' పేరుతో రూపొం దించిన తొలి పత్రికను ఆవిష్కరించారు. ఇది ఫార్మసీ స్కూల్ ఎదుగుదలకు తోడ్పడమే గాక, విస్తరణ ప్రయత్నాలకు ఉపకరిస్తుందన్నారు.ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, గోడ పత్రికల రూపకల్పన, క్విజ్, మౌఖిక ప్రదర్శన వంటి పలు పోటీల విజేతలకు బహుమతుల అందజేశారు.

కల్హేర్ తహసీల్‌లో అధికారుల దురుసు ప్రవర్తన



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్ తహసీల్దార్ కార్యాలయానికి పనుల నిమిత్తం వెళ్లిన ప్రజల పట్ల సంబంధిత అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని.. ఇది ఎంతమాత్రం సరికాదని కేవీపీఎస్ ఇల్లా కమిటీ సభ్యులు దత్తు అన్నారు. కేవీపీఎస్ మండల కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం మండల ప్రజలు తహసీల్దార్ కార్యాలయానికి వెళితే.. అధికారులు పట్టించుకోకపోవ డమే కాకుండా దురుసుగా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. ఏదైనా సర్టిఫికెట్ కావాలని పోతే డబ్బులు లేకుండా పనిచేసే పరిస్థితి లేదని ఆరోపించారు. తాహసిల్దార్ ఆఫీస్ అంటే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందంటూ ఆరోపణలు చేశారు. మండల ఆఫీసులో జరుగుతున్న అక్రమాలపై పనితీరుపై విచారణ జరపాలని.. ప్రజలను పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భూ సమస్యలు, పెండింగ్ ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.సమావేశంలో కెవిపిఎస్ మండల నాయకులుబాలరాజ్, నితిన్, బాబురావు, డేవిడ్ పాల్గొన్నారు.

ఇష్ట కళాశాలలో 'యాంటి డ్రగ్స్' అవేర్నెస్ ప్రోగ్రాం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని ఇష్ట జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్కోటిక్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్, నార్కోటిక్స్ ఇన్‌స్పెక్టర్ రాము నాయక్, సంగారెడ్డి సీఐ భాస్కర్ హాజరయ్యారు. డ్రగ్స్ వలన భావి సమాజానికి జరిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ మార్గదర్శనం చేశారు. డ్రగ్స్ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో అందరినీ ప్రభావితం చేసి జీవితాలను, సంబంధాలను సంఘాలను నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ తీసుకుంటే ఆరోగ్య సమస్యలతో పాటు మరణానికి కూడా దారి తీస్తుందన్నారు. ఈ అలవాటు ఆర్థిక, చట్టపరమైన సమస్యలకు దారి తీస్తుందన్నారు.విద్యార్థులు, యువత వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుం డా.. ప్రాణాలను కోల్పోతూ తల్లిదండ్రుల జీవితాలను ప్రశ్నా ర్థకంగా మార్చుతాయన్నారు. ఈ విషయాలన్నింటిపై వీడియోల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇష్ట జూని యర్ కళాశాల డైరెక్టర్ వినోద్‌కుమార్ మాటా డుతూ.. ఇష్టంతో చదువుకోవాలని విద్యార్థులను కోరారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికిరణ్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపాల్ ప్రభాకర్,వైస్ ప్రిన్సిపల్ షేక్ ఇబ్రహీం, కళాశాల లెక్చరర్ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బూచినెల్లి వాగులో ఇద్దరు గల్లంతు

ఒకరిని కాపాడిన స్థానికులు

మరొకరి కోసం గాలింపు





నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని కర్ణాటక సరిహద్దు పై గల బూచినెల్లి వాగు పై నుంచి వెళ్తున్న వరద ఉధృతిలో ఇద్దరు వ్యక్తులు కొట్టుకుపోయారు. గమనించిన స్థానికులు ఓ వ్యక్తిని రక్షించారు. మరో వ్యక్తి కోసం ముమ్మరంగా గాలింపు చేపడుతున్నట్టు తహసీల్దార్ రవీందర్ తెలిపారు. చిరాక్‌పల్లి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురవడంతో.. వరద ఉధృతి పెరిగి బూచినెల్లి వద్ద గల వాగు నుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నది. అయితే అదే సమయంలో కర్ణాటకలోని బీదర్ జిల్లాకు చెందిన షకీర్, ఇస్మాయిల్‌లు బీదర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్నారు. బూచినెల్లి బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని అంచనా వేయకుండా బ్రిడ్జి దాటే ప్రయత్నం చేశారు. దాంతో నీటి ఉధృతికి ఇద్దరు కొట్టుకుపోయారు. గమనించిన స్థానికులు ఇస్మాయిల్‌ను కాపాడారు. షకీల్ కోసం పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు వాగులో ముమ్మరంగా గాలిస్తున్నారు. కాగా ఇస్మాయిల్‌కు స్థానిక వైద్యశాలలో పరీక్షలు నిర్వహించి బూచినెల్లిలోని ఆయన బంధువుల ఇంటికి పంపించినట్టు తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో మహేందర్ రెడ్డిలు తెలిపారు. అలాగే ఘటనా స్థలానికి వెళ్లి ఆరా తీశారు. ఎక్కడైనా పొదల్లో ఇరుక్కొని ఉంటే దొరుకుతాడని.. లేనియెడల కర్ణాటకలోని కారింజా డ్యామ్‌కు వెళ్తాడా అని గాలింపు చేపడుతున్నారు. ఈ విషయాన్ని కర్ణాటక పోలీసులకు కూడా తెలియజేసినట్టు పోలీస్ అధికారులు తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ జే.జగ్జీవన్ అన్నారు. బుధవారం అంగన్వాడి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఖేడ్‌ను చెత్తలేని పట్టణంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో రోజువారీగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజలకు మున్సిపల్ సిబ్బందికి సహకరించి.. తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి శ్రీనివాస్, మునిసిపల్ సిబ్బంది, వార్డు ఆఫీసర్‌లు, డీపీఓ, మహిళా సంఘాలు, ఆర్ పి లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని డంపింగ్ యార్డ్‌ను అంకుర్ స్కూల్ విద్యార్థులు, వార్డ్ కౌన్సిలర్స్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జే జెగ్జీవన్ పాల్గొని.. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత గురించి, డంపింగ్ యార్డులో తడి, పొడి, హానికర చెత్తను వేరు చేయుట, వర్మి కంపోస్ట్ తయారీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద, మజీద్, సద్దాం, హన్మాండ్లు, శానిటేషన్ అధికారి శ్రీనివాస్,వార్డ్ ఆఫీసర్స్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

సింగూరు కుడి కాలువ పూర్తిచేసి మండలానికి నీళ్లు ఇవ్వాలి

ఆత్మకూరు రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సదాశివపేట

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఆత్మకూరు గ్రామంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది రైతులు రుణమాఫీ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి తక్షణమే రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలన్నారు. అలాగే సింగూరు కుడికాలువ పనులను వెంటనే పూర్తి చేసి సదాశివపేట మండలానికి నీళ్ల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రస్తుతం నీళ్ల రావడంలేదన్నారు. రికార్డుల్లో కాలువలు పూర్తిచేసినట్టు బిల్లులు తీసుకున్నారని.. అయినా నేటికి ఇంకా కాలువలు పూర్తిగాకాక నీళ్ల రావడంలేదన్నారు. సింగూరు పక్కన ఉన్న మండలంలో నీళ్ల లేక రైతులు పత్తి పంటలు వేస్తూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఆదేవిధంగా ఆత్మకూరు రోడ్డును సింగూర్ వరకు డబల్‌రోడ్డుగా విస్తరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైన నిధులను తక్షణమే కేటాయించాల న్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్, నాయకులు పి.అశోక్, మహేష్, పుష్పమ్మ రాములు, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై రాజకీయాలకు అతీతంగా పోరాడుదాం



నవతెలంగాణ-గుమ్మడిదల

రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పోరాడుదామని మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ ఆమ్లెట్ గ్రామమైన ప్యారానగర్ పరిసరా ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న డంప్ యార్డ్ నిలుపుదల కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరం కలిసి పోరాడాలి అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ దామోదర్ రాజనర్సింహ.. ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి దామోదర రాజ నర్సింహ హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆయనకు మండల ప్రాంత వాసుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కాబట్టి ఈ ప్రాంత నాయకులు రాజకీయాలు పోకుండా.. కలిసికట్టుగా అభివృద్ధి వైపు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు చిమ్ముల నరసింహారెడ్డి, హనుమంత రెడ్డి, అబిశెట్టి రాజశేఖర్, కంజర్ల శ్రీనివాస్, నాయకులు దేవేందర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, ఆకుల సత్యనారాయణ, తుపాకుల రాజు, చెన్నంశెట్టి సూర్యనారాయణ, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
గురువారం | 26 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

కళాశాలలో న్యాయ అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.భవానిచంద్ర ఆదేశాల ప్రకారం బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం మాటాడుతూ.. పిల్లలకు అన్ని చట్టలపై అవగాహన ఉండాలన్నారు. గృహహింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలన్నారు. అలాగే పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని.. ఏదైనా న్యాయ సహాయం కావాలంటే సంగారెడ్డిలోని న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

19వ వార్డులో రోడ్లు నిర్మించాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో రోడ్లు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దామోదర రాజ నర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంత్రిని కలిసి.. సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఇమ్రాన్ మాట్లాడుతూ.. పోచమ్మ బస్తీలో రోడ్లు అధ్వాన్నంగా తయారైందని ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఈ విషయమై బొల్లారం మున్సిపల్ కమీషనర్ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. పోచమ్మ బస్తి లో రోడ్లు, మిషన్ భగీరథ ఇతర సమస్యలను గాంధీభవన్ లో ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ దృష్టి కి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

టీజీఎస్సీడీసీఎల్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

లబ్దిదారులకు టీజీ ఎస్సీడీసీఎల్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని వాంగ్దల్‌తాండాకి చెందినా సావినాయక్, పీర్లతాండాకు చెందిన కత్ర హరిసింగ్, కిష్ట పూర్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి నారాయణకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలోతహేర్ మండల నాయకులు, పండరి రెడ్డి, రమేష్ చౌహాన్, జైపాల్, ప్రభాకర్ రెడ్డి, గుండుపాటిల్, శ్రీకాంత్ రెడ్డి, సచిన్ పాటీల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కరాటే పోటీలు

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 29న సదాశివపేట పట్టణంలోని గంజి మైదానం ఎదురుగా మున్సిపాల్టీ దగ్గర 14 నుంచి 17 ఏండ్ల లోపు బాల బాలికలకు కరాటే పోటీలు నిర్వహించనున్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు అని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు తమ వెంట బోనాఫైడ్ తీసుకు రావాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల క్రీడా సమైఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ అమూల్యమ్మ చెప్పారు. పూర్తి వివరాల కోసం సత్యనారాయణ పీడీ 9989218299/ 9848579970ను సంప్రదించాలన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన రామలింగం



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి నూతన ఎంపీడీఓగా రామలింగం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన శశి ప్రభ అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక మెడికల్ సెలవుపై వెళ్లింది. దాంతో మునిపల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో సూపరింటెంట్‌గా విధులు నిర్వహించిన రామలింగాన్ని పర్మనెంట్ ఎంపీడీవోగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

జిన్నారం ఎంఈఓగా కుమారస్వామి



నవతెలంగాణ-జిన్నారం

చెట్లపోతారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పీజీ హెచ్‌ఎం, జిన్నారం మండల నోడల్ అధికారిగా పనిచేస్తున్న కుమారస్వామికి జిన్నారం మండల ఇంచార్జ్ విద్యాధికారిగా అదనపు బాధ్యతలు కేటాయిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో జిన్నారం ఇంచార్జ్ ఎంఈఓగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, సీఆర్పీలు నూతన ఎంఈఓ కుమార స్వామిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా, ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, సీఆర్పీలు భాస్కర్, రజిత, వేణు, జంగయ్య బృందం పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలించిన ఎంపీడీఓ



నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్దా మండలంలోని కారముంగి, శిఖరఖానా, ఔదాతపూర్, ఏస్గి, గౌడగావ్ తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ మహేష్‌రావు బుధవారం పరిశీలించారు. అనంతరం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. స్వచ్ఛ కార్యక్రమం పై సమీక్ష చేసి పరిశుభ్రతకు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షం నీరు, మురుకి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వీధుల గుండా బ్లీచింగ్ ఫౌడర్ చల్లాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా జాకీర్ హుస్సేన్



నవతెలంగాణ-కోహీర్

మండల విద్యాధికారిగా ఎండి జాకీర్ హుస్సేన్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో విద్యా వ్యవస్థను బలోపేతము చేసేందుకు కృషి చేస్తానన్నారు.

చినుకు పడితే చిత్తడే..



నవతెలంగాణ-సదాశివపేట


సదాశివపేట పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వెళ్లే గేటు వద్ద చిత్తడిగా మారి కార్యాలయానికి వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షం పడినా.. గేటు ఎదుట నీరు నిలుస్తుండడంతో ప్రజలు కార్యాలయానికి వెళ్లలేక నానా అసవ్థలు పడుతున్నారు. ఏ సమస్య ఉన్నా మండల ప్రజా పరిషత్ భవనానికి వస్తుంటామని కానీ ఆ కార్యాలయ ఆవరణంలోనే మురిగు నీటి సమస్య ఉన్నదని ఎద్దేవా చేశారు. ఆ కార్యాలయంతో పాటు.. అక్కడే ప్రభుత్వ భవనాలు అగ్రికల్చర్ ఆఫీస్, అదేవిధంగా మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణం కూడా ఉన్నదని.. దాంతో ఆయా కార్యాలయాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు జరపాలని కోరుతున్నారు.

ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి



నవతెలంగాణ-సంగారెడ్డి

స్థానిక బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.అనంతరం గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ.. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సాధారణ జీవనం గడిపారని ఉన్నత ఆలోచన దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్, గోపాల్ లక్ష్మణ్ గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



జోగిపేట : జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 108 జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోగిపేటలోని బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.ప్రభాకర్‌గౌడ్, నాయకులు జగన్నాథం, ఉల్వాల వెంకటేశం, నరసింహులు, మహమ్మద్ ఖలీల్, శ్రీరామ్, హరీష్, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వెంచేర్ల నిర్మాణాలు అరికట్టాలి

నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న వెంచర్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఇన్చార్జి తహసిల్దార్ మధుకర్ రెడ్డికి దళిత సంఘాల ఆధవర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వెంచర్ల పైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పెద్దఎత్తున దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మొగులయ్య, రాజు, నర్సింలు, గోపాల్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి
- మునిపల్లిలోని మండలంలో పర్యటన
- తహసీల్దార్, పీహెచ్‌సీ, మోడల్ స్కూల్, మహిళా డిగ్రీ కళాశాలలో తనిఖీలు



నవతెలంగాణ-మునిపల్లి

ప్రజలకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరి ఆదేశించారు.మండల కేంద్రమైన మునిపల్లి తహసిల్దార్ కార్యాలయంతో పాటు మోడల్ స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బుదేరా మహిళా డిగ్రీ కళాశాలను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను, కంప్యూటర్ గదిని పరిశీలించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన షెడ్లకు కిరాయిలు కట్టించుకునేలా చూడాలని తహసీల్దార్ ఆశా జ్యోతిని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి కలియ తిరిగారు. డాక్టర్లు సమయానికి వస్తున్నారా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అక్కడ నుంచి బుదేరా మహిళా డిగ్రీ కళాశాలను తనిఖీ చేసి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అక్కడే వంటశాలను పరిశీలించి.. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కాగా మునిపల్లి ఆస్పత్రికి ఒకే పూట 108 అంబులెన్స్ సమయం పాలన పాటించకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని మునిపల్లి డాక్టర్ రవి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై అంబులెన్స్ సమయపాలన పాటించేలా చూడాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ గాయత్రిదేవిని కలెక్టర్ ఆదేశించారు. ఆమె వెంట తహసిల్దార్ ఆశాజ్యోతి, ఎంపీఓ అండాలమ్మ, డిప్యూటీ తహసీల్దార్ కృపానందం, ఆర్ఐ సురేష్, డా.రవి తదితరులు ఉన్నారు.

'డబుల్' ఇండ్లకు సీసీరోడ్డు వేయాలి :

- కలెక్టర్‌కు విన్నవించిన సీపీఐ (ఎం) నాయకులు



మండలంలో పర్యటించిన కలెక్టర్‌ను సీపీఐ(ఎం) నాయకులు కలిసి.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సీసీరోడ్డు వేయించాలని, డ్రైనేజీ నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు, మాజీ ఉప సర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. మునిపల్లిలో 72 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసి రెండేండ్లు గడుస్తున్నా.. వర్షం పడితే పైన ఉన్న స్లాబ్‌పై నీళ్లు అలాగే నిలబడుతున్నాయని.. దాంతో ఇండ్లు తొందరగా పాడయ్యే ప్రమాదం ఉన్నదన్నారు. కాబట్టి వెంటనే సదరు కాంట్రాక్టర్ పై చర్య తీసుకుని స్లాబ్లపై నీళ్ల నిల్వ ఉండకుండా చేయాలని, డ్రైనేజీ నిర్మించి ప్రజలు ఆరోగ్యాలను కాపాడాలని కలెక్టర్‌ను కోరారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ.. డబుల్ బెడ్ రూమ్ కాంట్రాక్టర్స్‌తో, అధికారులతో రేపు సమావేశం నిర్వహించి.. తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రమేష్ వెంట నగేష్, గోపాల్, నర్సింలు, రాజేందర్, నరేష్ తదితరులున్నారు.



నిమ్జ్ రైతుల పోరాటాం తీవ్రతరం

నవతెలంగాణ-న్యాల్‌కల్

నిమ్జ్ భూసేకరణ విరమించుకోవాలని రేజింతల్‌కు చెందిన పలువురు రైతులు మరోసారి పోరాటం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు బుధవారం రేజింతల్ గ్రామ భూ నిర్వాసితులు సమావేశమయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో నిమ్జ్‌కు భూములు మాత్రం ఇవ్వబోమని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. నిమ్జ్ భూసేకరణ వెంటనే విరమించుకోవాలని.. ప్రాణాలు పోయినా భూములు ఇచ్చేది లేదని రైతులు వైద్యనాథ్, గోపాల్ పలువురు తేల్చిచెప్పారు. ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసి పట్టా భూములను గుంజుకుంటే రైతుల తీవ్ర పరిణామాలు ఎదురుకోక తప్పదని హెచ్చరించారు. సాగు చేసుకునే తమ భూములను లాక్కుంటే.. తమ జీవనాధారం పోయి కుటుంబాలే రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నిమ్జ్ భూ బాధితులు వైద్యనాథ్, గోపాల్, నర్సింలు, శ్రీశైలం, తుకారం, మిట్టన్న, బక్కన్న పలువురు ఉన్నారు.

పోలీసు డ్యూటి మీట్ కోసం సెలక్షన్స్

- ఉత్తమ ప్రతిభ ఆధారంగా రాష్ట్రస్థాయి డ్యూటి మీట్‌కు ఎంపిక
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ఆవిర్భావం తరువాత తెలంగాణలో జరుగనున్న మొదటి పోలీసు డ్యూటి మీట్ సందర్భంగా జిల్లా స్థాయిలో అధికారులు, సిబ్బందిలో ప్రతిభను వెలికి తీసేందుకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సెలెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. ఏ కేసులో ఏ విధంగా నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలి, నేర స్థలంలో నేరం జరిగినప్పుడు ఆ నేరాన్ని నివృత్తి/డిటెక్ట్ చేయడానికి ఆ నేరస్థలంలో ఎలాంటి ఆధారాలు లభిస్తున్నాయని ఏ ఆధారాలు సేకరించాలి, నేరస్థలాన్ని ఏ విధంగా ప్రొటెక్ట్ చేయాలి అన్న అంశాలపై తాత్కాలిక నేరస్థలాలను ఏర్పాటు చేసి, ప్రాక్టికల్‌గా ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ఇన్వెస్టిగేషన్ అధికారులకు పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. ఏదైనా ఒక వస్తువును సీజ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ విధంగా భద్రపరచాలన్న అంశాలపై సెలక్షన్ నిర్వహించినట్టు తెలిపారు. అదేవిధంగా బాంబు స్క్వాడ్, నార్కోటిక్, ట్రాకర్ జాగిలాలను ఉపయోగించి ఏ విధంగా గుర్తించాలన్న అంశాలపై పరీక్షలు నిర్వహించామన్నారు. సిబ్బందికి తమ రొటీన్ వర్క్‌లో భాగంగా కంప్యూటర్ పై ఎంతవరకు అవగాహన ఉందనే అంశాలపై కమ్యూనికేషన్ స్కిల్స్, సైబర్ క్రైమ్స్ మరియు నేరస్థల ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీలకు సంబంధించి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జోనల్ లెవెల్ లో పోటీలకు పంపి స్తామని.. అనంతరం అక్టోబర్ 14 నుంచి 18 తేదీల వరకు జరిగే మొదటి తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్‌కు పంపిస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెడల్స్‌తో పాటు నగదు బహుమతి, సాలరీలలో బహుళ ఇంక్రిమెంట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్ మీట్ కు సంబంధించి చార్మినార్ జోన్‌కు జిల్లా ఎస్పీ నోడల్ అధికారిగా వహించగా, సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ మేట్స్ సెలక్షన్‌కు జిల్లా ఎస్పీ జిల్లా అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు ఇంచార్జ్‌గా వ్యవహరించనున్నట్టు చెప్పారు.

నిజాంపేట్ పీహెచ్సీలో ఎమ్మెల్యే తనిఖీలు



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన నిజాంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, దస్త్రావేజులను, సిబ్బంది హాజరు తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజేశ్వర్‌ను, సిబ్బందిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమది ప్రజా ప్రభుత్వం అని.. ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం అందాలన్నదే ధ్యేయమన్నారు. ప్రతి పేదవానికి ఉచిత వైద్యం అందాలని ప్రభుత్వ దెయ్యం అని ఎమ్మెల్యే అన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ రాజేశ్వర్‌కు సూచించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విషపు జ్వరాలు, దగ్గు, జలుబు వంటి వ్యాధులు లక్షణాలు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో వెంటనే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల డాక్టర్ రాజేశ్వర్, మరియు స్టాఫ్, నాయకులు మన్నే కృష్ణ,గోలి రాములు, మాజీ ఎంపీటీసీ లు రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ రాధాకిషన్ , వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిర్మిస్తున్న వెంచర్లను తొలగించాలి



నవతెలంగాణ-కొండాపూర్

మండల వ్యాప్తంగా అక్రమంగా నిర్మిస్తున్న వెంచర్లను తొలగించి.. ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. పార్టీ కొండాపూర్ మండల కమిటీ సమావేశాన్ని స్థానిక కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అక్రమంగా ప్రభుత్వ అసైన్మెంట్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై ఆక్రమించి.. వెంచర్లను నిర్మిస్తున్నారన్నారు. వెంచర్ల ద్వారా వ్యాపారం చేస్తున్న వారి పైన కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. జిల్లా అధికారుల పర్యవేక్షణా లోపంతోనే రోజుకో అక్రమ వెంచర్ పుట్టుకొస్తున్నదని ఆరోపించారు. కాబట్టి కలెక్టర్ స్పందించి.. ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. కబ్జాకు గురవుతున్న భూమిని అధికారులు స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూమి పరిరక్షణకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను ఏకం చేసి రానున్న రోజుల్లో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, మండల కార్యదర్శి రాజయ్య, మండల నాయకులు బాబు రావు, ఆసిఫ్ అలీ, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి



నవతెలంగాణ-కల్హేర్

తమది పేదల ప్రభుత్వమని.. ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నిజాంపేట్ మండలంలోని మునిగేపల్లిలో బుధవారం నిర్వహించిన మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ పేదవానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డలకు ఉచితంగా బస్సు సౌకర్యం, గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఒక్క పేదవానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. ప్రతీ రైతుకి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తమదే అన్నారు.పేర్లు తప్పుపడటం, కొన్ని అనివార్య కారణాలవల్ల ఏదో కొంత చిన్న చిన్న సమస్యల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదని.. అర్హులైన రైతులందరికీ కూడా రుణమాఫీ తప్పకుండా చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ ఎంపీడీఓ రమేష్ బాబు.ఎంపీవో శ్రీనివాస్, తహసీల్దార్ నాగజ్యోతి,నాయకులు మన్నే కృష్ణ, రాములు, మాజీ ఎంపీటీసీలురఘుపతిరెడ్డి, మాజీ సర్పంచ్, రాధాకిషన్, వెంకటేష్, శ్రీకాంత్, తోఫీక్, మిస్కిన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులందరికీ బోనస్ ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్
- ధర్నాకు సంబంధించిన కరపత్రం విడుదల



నవతెలంగాణ-సంగారెడ్డి

కార్మికులందరికీ బోనస్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్ డిమాండ్ చేశారు. ఈనెల 28న కలెక్టోరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్లో బుధవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా బి. మల్లేష్ మాట్లాడుతూ.. జిల్లాలో 2 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని.. అందులో 1,50,000 మంది కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయకుండా యాజమాన్యాలు శ్రమదోపిడికి పాల్పడుతున్నాయన్నారు. కార్మికులకు బోనస్ ఇవ్వాలని చట్టం చెబుతున్నా.. అమలు చేయడం లేదని అలాంటి పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు.చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో జిల్లాలోని కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, నాయకులు శ్రీధర్, అలీ భాయ్, శివ, గోపాల్ రెడ్డి, అచ్చం నాయుడు, ఆనంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు నియామక పత్రాలు జారీ చేయాలి







నవతెలంగాణ-వట్‌పల్లి, రాయికోడ్, చౌటకూర్

61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల వారసులగా తమకు వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేసి.. వెంటనే రెగ్యులరైజ్ చేయాలని వీఆర్ఏలు వట్‌పల్లి, రాయికోడ్, చౌటకూర్ మండలాల తహసీల్దార్‌లకు వేర్వేరుగా బుధవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ జీవో 81, 85, ప్రకారం 3797 మంది పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు జారీ చేశారని.. కానీ ఆయా జీవోలపై స్టే ఉన్న కారణంగా నియామక పత్రాలను ఇప్పటివరకు అందజేయలేదన్నారు. దాంతో21, 11, 23న హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులు అనుసరించి జీవో 81పై స్టేను తొలగించారని.. అప్పటనుండి తహసీల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి పనిలోనూ తమవంతుగా సేవల అందిస్తున్నామన్నారు. కాగా ఆర్థిక పరిస్థితుల కారణంగానే 17 మంది వీఆర్ఏలు మరణించారని ఆరోపించారు. కాబట్టి ఇప్పటికైనా తమను గుర్తించి.. నియామక పత్రాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో రాయికోడ్‌లో రవీందర్, సిరాజుద్దీన్, గాలయ్య ,రాజకుమార్, సిరాజ్, అంజమ్మ, చౌట కూర్‌లో గారెల కిష్టయ్య, ధనరా జ్, సునీల్, అశోక్, అనిల్, రాజు, మోహన్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్లు అందజేత



నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల ట్రైనింగ్ ప్రోగ్రాంలో శిక్షణ పొందిన మహిళలకు మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ శివరాజు పాటిల్, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ వడ్ల మహేశ్వరి వీరేశం బుధవారం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధిని పొందడం కోసం.. కుట్టుమిషన్లకు సంబంధించిన వివిధ కోర్సులను పద్మ ట్రైనర్‌తో శిక్షణను ఇప్పించి, వారందరికీ తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ సొసైటీ నుంచి సర్టిఫికెట్లను ఇప్పించడం జరిగిందన్నారు. నేటి కాలంలో పెరిగే ఖర్చులకు భర్తకు కుటుంబంపై ఎక్కువ భారం పడనీయకుండా ఎంతో కొంత సహాయంగా ఉండేందుకు గాను, భార్యలు కూడా చిన్న చిన్న రంగాల్లో ఉపాధిని కల్పించుకొని కుటుంబానికి అండగా ఉండేటట్లు కృషి చేస్తున్నారన్నారు. మహిళలు పురుషులకు ఏమాత్రం తగ్గకుండా అన్ని రంగాలలో మహిళ శక్తిని చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మఠం శైలజ, ప్రవీణ శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హద్నూర్ రైతు వేదికలో పోషణ అభయాన్



నవతెలంగాణ-న్యాల్‌కల్

హద్నూర్ రైతు వేదికలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని మండల శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సీడీపీఓ అంజమ్మ, సూపర్వైజర్ అనితకుమారి పర్యవేక్షణలో పోషణ మాసం సందర్భంగా అంగన్వాడీలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన చేశారు. గర్భిణీలు మంచి ఆరోగ్యం కోసం ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. పరిశుభ్రతల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలోబ్లాక్ కోఆర్డినేటర్ పవన్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ కాశీనాథ్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేస్తా..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

స్థానిక ఎమ్మెల్యే సహకారంతో నారాయణఖేడ్ మున్సిపాల్టీని మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ వైస్ చైర్మెన్‌శంకర్ సెట్ ధీమావ్యక్తం చేశారు. మూడోవార్డు మంగల్‌పేట గల్లీలో హనుమాన్‌మందిర్ సమీపంలో బుధవారం సీసీరోడ్డును వేయించారు. కాగా ఈ దారి పూర్తిగా దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సదరు కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకు రాగా.. వెంటనే స్పందించి సీసీరోడ్డు వేయించారు. అడగ్గానే రోడ్డు వేయించిన ఆయనకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విటల్, వీరేశం, సాయిలు, తదితరులు ఉన్నారు.

సర్దుబాటు జీవోను వెంటనే రద్దు చేయాలి



నవతెలంగాణ- చిలిపిచేడ్

ప్రభుత్వం తెచ్చిన ఉపాధ్యాయుల సర్దుబాటు జీవోను వెంటనే రద్దు చేయాలని చిలిపిచేడ్ మండల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. జీవో ప్రకారం 1-10 విద్యార్థులకు ఒక టీచర్, 11-60వరకు ఇద్దరు టీచర్లు ఉండాలనే నిబంధన ప్రాథమిక స్థాయి పాఠశాలలకు ఎంత మాత్రం మంచిది కాదన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలకు పునాది లాంటిదని, ఈ స్థాయి లోనే ప్రతి తరగతికి ఒక టీచర్ కచ్చితంగా ఉండాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక టీచర్ ఉండాలని డిమాండ్ చేస్తూ కాంప్లెక్స్ సమావేశం మధ్యాహ్న భోజన విరామం సమయంలో నిరసన తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వెంకటకృష్ణ, సత్యనారాయణ, సునీల్, మహేష్, భిక్షపతి, బుచ్చిరాములు, నరేందరెడ్డి, నరేష్, అనిత, ఉమారాణి, లావణ్య , ఉష్శ్రీ కరుణశ్రీ, విశాల, ప్రత్యూష, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

- పీహెచ్సీ డాక్టర్ వికాస్



నవతెలంగాణ-మనోహరాబాద్

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని పిహెచ్సి డాక్టర్ వికాస్ పేర్కొన్నారు. స్వచ్చత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మనోహరాబాద్ మండలం లోని 17 గ్రామపంచాయతీ పారిశుద్య కార్మికులకు పీహెచ్‌లో బుధవారం వైద్య పరీక్షలు చేశారు. అలాగే వారికి మందులను అందజేశారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు గ్రామాలలో పారిశుధ్యం కోసం పనులు చేస్తారని వారంతా ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు. డాక్టర్ జ్యోత్స్న. ఎంపీఓ లక్ష్మీనరసింహులు. గ్రామ పంచాయతీల కార్యదర్శులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సోమ లింగారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతి ట్రేడర్స్; జగదాంబ ట్రేడర్స్ అయ్యప్ప దుకాణాల లో వివిధ కంపెనీలకు చెందిన పురుగు మందుల నమూనాలను సేకరించి పరీక్ష కొరకు హైదరాబాద్‌లోని పెస్టిసైడ్ ల్యాబ్‌కు పంపించామన్నారు.

జంతు శాస్త్ర విద్యార్థుల క్షేత్ర పర్యటన



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ బీఎస్ఈ బీజీజెస్ సీ తృతీయ సంవత్సరం విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మెదక్‌లోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. మత్స్య శాఖ అధికారులైన ఏడి మల్లేశం ఆధ్వర్యంలో ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ కుమార్ చేప పిల్లల పెంపకాన్ని వివరిస్తూ నర్సరీ కుంటలను, బ్రీడింగ్ కుంటలను, హచ్చింగ్ జార్‌లను చేప పిల్లల పెంపకంలో ఎలా ఉపయోగిస్తారో విద్యార్థులకు వివరించారు. జూన్, జూలై నెలలో వర్షాకాలం ప్రారంభం కాగానే ఎదిగిన చేపలకు హార్మోన్లను ఇంజక్షన్ల రూపంలో ఇచ్చి చేప విత్తనాలను సేకరించే పద్ధతులను, చేప విత్తనాలను రైతులకు ఎలా రవాణా చేస్తారు తెలియజేశారు. విద్యార్థులు క్షేత్రంలోని సహజ కుంటలను, బ్రీడింగ్ కుంటలను, నర్సరీ కుంటలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ జె. విశ్వనాథం, వినోద్ కుమార్, నాగరాణి విద్యార్థులు పాల్గొన్నారు

స్వచ్ఛతాహి కళ ఉత్సవం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగంగా కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల అన్నారు. నూతనంగా నియమితులైన ఎంఈఓ యాదగిరి, నరేందర్ రెడ్డి హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన కళా ఉత్సవ్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని హైస్కూల్ 9,10,11,12, తరగతి విద్యారులు వారి ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఈ కార్యక్రమాలు అక్టోబర్ 2వ తేది వరకు కొనసాగుతాయన్నారు.

26న జరిగే పెన్షన్ ఆక్రోష్ మార్చ్‌ను విజయవంతం చేద్దాం

- టీఎస్ సీపీఎస్ఈయూ



నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యుపిఎస్, సీపిఎస్ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న మెదక్ జిల్లా కేంద్రంలో నిరసనలు తెలుపుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు భిక్కనూరు ఎల్లయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత విధానాలకు పాల్పడుతుందన్నారు. యుపిఎస్, సిపిఎస్ విధానాలను రద్దు చేసుకోవాలన్నారు. పెన్షన్ అక్రోస్ మార్చ్ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నూతన ఎంఈఓగా యాదగిరి



నవతెలంగాణ-నిజాంపేట

నూతన ఎంఈఓగా యాదగిరి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఎంఈఓగా నియమించినందుకు జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌కు, తోటి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి కృషితో పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, పాఠశాలలోని విద్యార్థులకు మంచి విద్యా బోధన అందించేలా కృషి చేసి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతామన్నారు.

ఎంఈఓగా పర్వతి సత్యనారాయణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పర్వతి సత్యనారా యణ నూతన ఎంఈఓగా పదవీ బాధ్య తలు చేపట్టారు. ఇన్చార్జి ఎంఈఓగా బాధ్యతలు నిర్వర్తించిన బుచ్చా నాయక్ బుధవారం పర్వతి సత్యనారాయణకు బాధ్యతలు అప్పగించారు. పర్వతి సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులకు సరియైన బోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులకు మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

మండల విద్యాధికారిగా పదవీ బాధ్యతలు



నవతెలంగాణ-చేగుంట

ఉపాధ్యాయులు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని మండల విద్యాధికారి టి. నీరజ పేర్కొన్నారు. చేగుంట జెడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు టి.నీరజ బుధవారం మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అన్ని ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నావత్ సురేష్, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, టిపిటిఎఫ్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు విఠల్ రెడ్డి, నర్సింహా రావు, సుధాకర్ రెడ్డి, సురేందర్, తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావు వెంకటేష్, రేఖ, అమరేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో చెరువులో దూకి ఆత్మహత్య



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

అప్పుల బాధతో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. హవేలీ ఘనపూర్ ఏఎస్ఐ సమీరుద్దీన్, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన అరిగే గోపాల్ (45) కూతురు వివాహం కోసం చేసిన అప్పులు కట్టలేక మానసికంగా బాధపడుతూ ఉండేవాడు.అప్పులు కట్టలేక అరిగే గోపాల్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వగానే అక్కడికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో చెరువులో నుంచి అరిగే గోపాల్ మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సమీవుద్దీన్ తెలిపారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు



నవతెలంగాణ-కౌడిపల్లి

ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని ఎంఈఓ బాల్ రాజ్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలించేందుకు ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండే విధంగా చూడాలని ఆయన సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలు బోధించాలని తెలిపారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎంఈఓను వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు శాలువాతో సన్మానించారు.

మంత్రి పైరవీతోనే చర్యలు ఆగేనా..?

- సాయికృష్ణ హాస్పిటల్ తప్పులన్నీ మాఫీయేనా..?
- ప్రసవంలో తల్లి బిడ్డల మరణం కేసులో అనుమానాలు ఎన్నో..?
- నాలుగు నెలలైనా చర్యలు సున్న



నవతెలంగాణ-రామాయంపేట

సాయి కృష్ణ హాస్పిటల్ వైద్యుల పొరపాటు వల్ల తల్లి బిడ్డలు మృతి చెందిన కేసులో, హాస్పిటల్ యాజమాన్యం సామాజిక వర్గానికి చెందిన ఓ మంత్రితో పైరవి చేయడం వల్ల నాలుగు నెలలు అయినా నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రచారం సాగుతుంది. సామాన్యులను చిన్నచిన్న తప్పులకు జైళ్ల పాలు చేసే మన చట్టాలు.. ప్రాణాలు పోయేందుకు కారణమైనా సరే.. ఆర్థిక బలం, రాజకీయ పలుకుబడి ఉంటే చాలు.. మన చట్టాలు వారికి చుట్టాలుగా మారిపోతున్నాయి. ప్రసవానికి ఓ ప్రైవేటు హాస్పిటల్‌కి వచ్చిన మహిళకు, అధిక మోతాదులో మందులు ఇచ్చి, దాంతో తీవ్ర రక్తస్రావం అవుతున్న ఆమెను, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా హైదరాబాద్‌కు పంపడంతో ఆమె ప్రాణాలు కోల్పోయిందని విచారణ అధికారులు తేల్చారు. విచారణ పూర్తి అయి నాలుగు నెలలు అవతున్నా నేటి వరకు ఆ ఆసుపత్రిపై గాని, డాక్టర్లపై గాని ఎలాంటి చర్యలు లేవు.

డాక్టర్ పొరపాటు వల్లే బాలింత మృతి..

ఈ సంవత్సరం మే 17న రామాయంపేట పట్టణానికి చెందిన ఎస్తేర్ (23) అనే మహిళ, పట్టణంలోని సాయి కృష్ణ హాస్పిటల్‌లో ప్రసవానికి వచ్చి తల్లి బిడ్డలు మృతి చెందిన సంఘటన తెలిసిందే. ఈ విషయమై 'నవతెలంగాణ'లో వచ్చిన కథనంతో పాటు, మృతురాలి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన కలెక్టర్ విచారణ నిమిత్తం ప్రత్యేక వైద్య బృందాన్ని నియమించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ నేతృత్వంలోని ప్రత్యేక వైద్య బృందం జూన్ 11న సాయి కృష్ణ హాస్పిటల్‌లో విచారణ జరిపారు. ఈ విచారణలో ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యంతో పాటు, పొరపాట్లు వెలుగులోకి వచ్చాయి. జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్తేర్‌కు కడుపులో మృతి చెందిన బిడ్డను బయటకు తీయడానికి అధిక మోతాదులో మందులు ఇవ్వడంతోనే తీవ్ర రక్తస్రావం జరిగింది. తీవ్ర రక్తస్రావం జరుగుతుండగా, అర్హత గల డాక్టర్ నేతృత్వంలో గాని, స్టాఫ్ నర్స్‌ల ఆధ్వర్యంలో ఆమెకు రక్తాన్ని ఎక్కిస్తూ హైదరాబాద్ ఆసుపత్రికి పంపాల్సింది. అలా చేస్తే ప్రాణాన్ని కాపాడగలిగే వారు. అలా చేయకుండా ఓ కాంపౌండర్‌తో అంబులెన్స్‌లో ఎలాంటి రక్తం సపోర్టు లేకుండా పంపించారు. 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్ కాకుండా, బ్లడ్ బ్యాంక్ అందుబాటులో ఉన్న 20 కిలోమీటర్ల దూరంలోని మెదక్ పంపి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదేమో. ఇలా తప్పు మీద తప్పు చేయకపోతే ప్రాణం దక్కేదేమో అని జిల్లా వైద్యాధికారి విచారణలో విలేకరులకు తెలిపారు.

జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేశాం

– జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

నాలుగు నెలలైనా సాయి కృష్ణ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోకపోవడంపై జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ వివరణ కోరగా.. వైద్యుల పొరపాటు జరిగింది నిజమేనని, పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్‌కు అందజేశామని తెలిపారు. తదుపరి చర్యలు జిల్లా కలెక్టర్ తీసుకోవాల్సి ఉందన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవం

- సామూహిక సీమంతాలు



నవ తెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో నాలుగో అంగన్వాడి, కోమటిపల్లి అంగన్వాడి, కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి అధ్యక్షతన అంగన్వాడి టీచర్లు గౌసియా, సావిత్రి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి గర్భిణీ బాలింతలనుద్దేశించి మాట్లాడారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల తల్లిదండ్రులు గర్భిణీలు బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలతో పాటు గుడ్డు, పాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఇంట్లో తీసుకునే ఆహారంతో పాటు అంగన్వాడి కేంద్రంలో అందించే పాలు, గుడ్డు, ఆకుకూరలతో అన్నం భుజించాలని సూచించారు. గర్భిణీలు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని సూచించారు. వర్షాకాలంలో తలెత్తే సీజన్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలన్నారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు ఆశలు పాల్గొన్నారు.

ఇండియన్ గ్యాస్ గోదాంలోని సిలిండర్ తనిఖీ



నవతెలంగాణ-వెల్దుర్తి

ఇండియన్ గ్యాస్ గోదాం నుంచి వాహనం ద్వారా పరిసరాల ప్రాంతాల ప్రజలకు గ్యాస్ సిలిండర్లు అందించే క్రమం లో సోమవారం మండల పరిధి దామరంచ గ్రామ పరిసరాల్లో పొదల చాటున అక్రమంగా భర్తీ సిలిండర్ నుంచి ఖాళీ సిలిండర్‌లోనికి గ్యాస్‌ను రీ ఫిలింగ్ చేస్తుండ గా దామరంచ ప్రజలు పట్టుకొని నిలదీశారు. తదనంతరం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ సంఘటన స్థలానికి చేరుకొని ప్రజలకు నచ్చజెప్పి సిలిండర్ల వాహనంతో గోదాంకు చేరుకున్న విషయంపై తహశీల్దార్ కృష్ణ, ఆర్ఐ జయభారత్ రెడ్డితో కలిసి ఇండియన్ గ్యాస్ గోదాం లోని సిలిండర్‌లను తూకం వేసి తనిఖీలు నిర్వహించారు. రీఫిలింగ్ సమాచారాన్ని సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. సివిల్ సప్లై అధికారులు వచ్చి క్షుణ్ణంగా ఎంక్వైరీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వినియోగదారులు సిలిండర్ తీసుకునే ముందు వేటు, సీల్, సరిగా ఉందో లేదో చూసుకోవాలని తెలిపారు. రానున్న రోజుల్లో పెట్రోల్, రేషన్, షాప్‌లో తనిఖీలు చేపడతామన్నారు.

కోదండరాంను సన్మానించిన మాల మహానాడు నాయకులు

- జాతీయ మాల మహానాడు రాష్ట కమిటీ విస్తృతస్థాయి సమావేశం



నవతెలంగాణ-నిజాంపేట

జాతీయ మాల మహానాడు రాష్ట్ర కమిటీ విస్తృతస్థాయి సమావేశం హైదరాబాదులోని దళిత స్టడీ సెంటర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాట కమిటీ పిలుపు మేరకు జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను మాల మహానాడు నాయకులు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. మాల మాదిగలను విభజించి పాలన చేస్తున్నారన్నారు. అక్టోబర్ 25 నుంచి జిల్లాల వారిగా పాదయాత్రలు చేపడ తామన్నారు. మాలల జాతి కోసం అందరం కష్టపడి పని చేయాలని, భవిష్యత్ తరాల కోసం అందరం ఏకతాటిపైకి వచ్చి పోరాటాలు చేయాలన్నారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు అల్లూరి సంజీవ, కౌడిపల్లి శివ, నర్సాపూర్ నరేష్, నిజాంపేట మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య, పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం

- రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ సభ్యులు జిల్లా అధ్యక్షులు టి రాజు



నవ తెలంగాణ-మెదక్ టౌన్

25 సెప్టెంబర్ ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా బుధవారం ఛాంబర్ ఆఫ్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు ఫార్మసిస్టులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బస్ డిపో నుంచి రాందాస్ చౌరస్తా వద్దకు ర్యాలీగా వెళ్లి ఫార్మసిస్ట్ ప్రాధాన్యతను చాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు తోడుపునూరి రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఫార్మసిస్టులు ఐక్యం కావాలన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా స్వల్ప కాలంలోనే వారి సమస్యలను తీరుస్తానని తెలిపారు. ఫార్మసిస్టుల విధివిధానాలను తెలియపరిచారు. రోగులను నయం చేయడంలో డాక్టర్ తర్వాత స్థానంలో ఉండి తనదైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫార్మసిస్ట్ సోదరులకు ధన్యవాదాలు; ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంగమేష్, మెదక్ ఏరియా అధ్యక్షులు రాగం శ్రీనివాస్, కార్యదర్శి శేషాచారి, కోశాధికారి రాధా కిషన్, ఫార్మసిస్ట్ కోఆర్డినేటర్ జుబేర్ అహ్మద్, ఫార్మసిస్టులు లక్ష్మి నారాయణ, రమణ, అశోక్, మనోహర్, శ్రీనివాస్, శ్రీహరి, పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

- జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను బుధవారం సన్మానించారు. తూప్రాన్, మాసాయిపేట, మనోహరాబాద్, శివంపేట, చేగుంట, వెల్దుర్తి, నేషనల్ హైవేను అనుకొని వున్న మండలాలలో సమర్థవంతంగా ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తున్న వారిని సన్మానించారు. కవులుగా, కళాకారులుగా, సమాజ సేవకులుగా ఉంటూ పాఠశాల, సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే 56 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సన్మానించారు. పురోహితులు, వ్యాఖ్యాత హరిరంజన్ శర్మతో సరస్వతి పూజ నిర్వహించి, జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ భారతి కోడె, జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్ హైవేస్ మేనేజర్ వెంకటరమణ, జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పి.బి మురళిలు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్ పాల్గొన్నారు

55 ఏళ్లు పైబడిన వీఆర్ఏలకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-వెల్దుర్తి

ఎటువంటి బెనిఫిట్స్ పొందకుండా రిటైర్మెంట్ అవుతూ రోడ్డున పడుతున్న 55 -61 వయస్సు మధ్య గల వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు కోరారు. ఈ మేరకు బుధవారం తహశీల్దార్ కృష్ణకు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. వీఆర్ఏ కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు.

పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండల పిఆర్టియు అధ్యక్షునిగా సునీల్, ప్రధాన కార్యదర్శిగా బుచ్చి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిలిపిచేడ్ మండల సర్వసభ్య సమావేశం స్థానిక ప్రాథమిక పాఠశాలలో జరిగింది. ఈ సమావేశంలో 2024-26కు గాను పిఆర్టియు చిలిపిచేడ్ మండల అధ్యక్షులుగా సునీల్, ప్రధాన కార్యదర్శిగా బుచ్చిరాములు, అసోసియేట్ అధ్యక్షులుగా, శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా వాణిదేవి, కార్యదర్శిగా నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ, శివంపేట మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మనోహరాబాద్ మండల కార్యదర్శి గురువి నాయుడు, నర్సాపూర్ మండల ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్, చిలిపిచేడ్ మండల సీనియర్ నాయకులు మురళి, శర్వన్, నాగేందర్ రెడ్డి , ఎన్నికల అధికారులుగా ప్రసన్నకుమార్ , రమేష్ నాయక్, మండల టిఆర్టియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌కు టేబుల్స్, బీరువా అందజేత



నవతెలంగాణ-చిలిపిచెడ్


మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.35 వేలు గోవర్ధన్ రెడ్డి బ్రదర్స్ బ్యాండ్ సెట్, టీచర్ టేబుల్స్, బీరువాను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ మాట్లాడుతూ అడగ్గానే పాఠశాల విద్యార్థులకు బ్యాండ్ సెట్, టీచర్ టేబుల్స్, బీరువా అందజేసిన చౌటకూరి గోవర్ధన్ రెడ్డి బ్రదర్స్‌కు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి బ్రదర్స్‌కు శాలువాతో సన్మానించారు.

అందరికీ సహాయం చేస్తాం: గోవర్ధన్ రెడ్డి బ్రదర్స్

ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానన్నారు. మండలంలోని నిరుపేదలకు పుస్తె మెట్టలు, విద్యార్థులకు నగదు, మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం కూడా ప్రతిసారి అందజేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలకు ఏదో ఒకటి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ ,ఆదినారాయణ, శ్రీనివాస్, నాగమణి , శ్రీనివాస రావు, శంకర్ సింగ్, మల్లేశం, రాజా మల్లేశం పాల్గొన్నారు.

మగ్గుతున్న మధ్యాహ్న భోజన బియ్యం

- అక్షయ పాత్ర విద్యార్థులకు భోజనం
- పురుగులు పట్టిన 40 క్వింటాళ్ల బియ్యం
- వెనుకకు తీసుకోని అధికారులు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో డిసెంబర్ 2022 నుంచి అక్షయ పాత్ర ద్వారా భోజనాన్ని అందిస్తున్నారు. అప్పటి వరకు మధ్యాహ్న భోజనం వండడానికి ప్రభుత్వం సరఫరా చేసిన దాదాపు 40 క్వింటాళ్ల బియ్యం నేటికీ పాఠశాల గదిలోనే మగ్గుతూ, పురుగులు పట్టి, తుట్లు పట్టి ఉన్నాయి. నిబంధనల ప్రకారం, అక్షయ పాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం సరఫరా జరుగుతున్నందున, మిగులు బియ్యం ప్రభుత్వం వెనకకు తీసుకోవాలి. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళీ మోహన్ ఎన్నో సార్లు బియ్యం గురించి నివేదికను పంపి, బియ్యాన్ని వెనుకకు తీసుకోవాలని కోరినా, సంబంధిత అధికారులు బియ్యం వెనుకకు తీసుకోలేదు. నేటి వరకు బియ్యం పాఠశాలలో మగ్గుతూ, పురుగులు పట్టి పాడవుతున్నాయి. అంతే కాకుండా ఒక గదిలో బియ్యం నిలువ ఉంచడం వల్ల ఆ గదిలో తరగతులు నిర్వహించడానికి వీలు లేకుండా, నిరుపయోగంగా ఉంటుంది. పాఠశాల ఆవరణలోనే జూనియర్ కళాశాల కూడా నిర్వహించడంతో పాఠశాల తరగతులకు గదులు సరిపోక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బియ్యం తరలిస్తే పాఠశాల విద్యార్థులకు ఒక గది అదనంగా లభించి, పాఠాలు చెప్పడానికి సౌకర్యవంతంగా ఉంటుంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి బియ్యాన్ని తరలించాలని విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

ప్రధాన ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించి మురళీ మోహన్ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఉపాధ్యాయ బృందం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా మురళీ మోహన్ మాట్లాడు తూ సహచర ఉపాధ్యాయుల సహకా రం, విద్యార్థులు క్రమ శిక్షణ, తోడ్పా టు వల్లనే తాను ప్రధానోపాధ్యాయుడి వృత్తికి న్యాయం చేయగలుగుతున్నా నని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ఎస్.ఎమ్.సి చైర్మన్ ఎండి బాఖర్, ఏం.ఎన్.ఓ రామకృష్ణ, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

జోరుగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలో బీజేపీ సభ్యత్వ నమోదును మున్సిపల్ శాఖ అధ్యక్షుడు భూమన్నగారి జానకి రామ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాభివృద్ధి కేవలం దేశ ప్రజల సంక్షేమం, పేదరిక నిర్మూలన, దేశంలో అవినీతి నిరోధం వంటి కార్యక్రమాలను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ శాఖ ఉపాధ్యక్షుడు పోతరాజు నాగరాజ్, పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
గురువారం | 26 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

డబుల్ ఇళ్ల మంజూరి వ్యవహారంపై మంత్రి ఆరా



- నవతెలంగాణ కథనానికి స్పందన
- బాధితులతో ఫోన్లో సంభాషించిన మంత్రి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

"రూ. 2 లక్షలకే డబుల్ ఇళ్ళు", "ఎవ్వరొస్తారో.. చూస్తాం..!" అనే శీర్షికలతో బల్వంతాపూర్ గ్రామంలో డబుల్ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్నా అక్రమాలను నవతెలంగాణ తెలుగు దినపత్రిక ఈ నెల 18,19 తేదీల్లో వరుస కథనాలను ప్రచురించింది. ఈ కథనాలకు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించారు. ఈ మేరకు బాధితులతో మంత్రి ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. గత ప్రభుత్వం మీరే అసలైన లబ్దిదారులు అంటూ ఎంక్వేరి చేసి 2020లో తమకు డబుల్ ఇళ్ళు కేటాయించిందని, అప్పటి నుంచి 4 ఏళ్లుగా అక్కడే ఉండి జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఐతే తాజాగా అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని అనర్హుల పేర్లు కేటాయించి తమను ఖాళీ చేసి వెళ్లాలని అధికారులు చెప్పడంతో తాము అయోమయానికి గురయ్యామని మంత్రికి ఫోన్లో వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులకు న్యాయం జరిగేలా చేస్తానని మంత్రి పొన్నం హామీ ఇచ్చినట్లు డబుల్ బెడ్రూమ్ బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా నిజాలను నిర్భయంగా పాలకులకు చేర్చిన నవతెలంగాణ పత్రికకు తాము కృత్ఞతలు తెలుపుతున్నామన్నారు.

జీపీ కార్మికులకు వైద్య పరీక్షలు




- మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎంపీడీఓ భాస్కరశర్మ

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్యం, సానిటేషన్ పనులు చేసే కార్మికుల ఆరోగ్య పరిస్థితులు ప్రభుత్వం తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తుందని ఎంపీడీఓ భాస్కరశర్మ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం తిమ్మాపూర్ పీహెచ్సీలో పారిశుద్ధ్యం, సానిటేషన్ కార్మికులకు డాక్టర్ సయ్యద్ ముద్దస్సిర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 2వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషన్ రఘోత్తంరెడ్డి, ఆయుష్ యాదగిరి,ఆస్పత్రి సిబ్బంది, తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి, పెద్దగుండవెల్లి గ్రామ పంచాయతీల కార్మికులు ఉన్నారు.

అసంఘటిత రంగ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ములు బాల నర్సయ్య



నవతెలంగాణ-కొండపాక

ప్రభుత్వాం అసంఘటిత రంగ కార్మికుల పట్ల వహిస్తున్నా నిర్లక్ష్య వైఖరి తగదని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ములు బాల నర్సయ్య డిమాండ్ చేశారు. బుధవారం రోజున సీపీఐ(ఎం) కొండపాక మండల కమిటీ సమావేశం వెలకట్ట ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారంట లతోపాటు అనేక సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి హామీ ఇచ్చారన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో పూర్తి చేయలేక పోయిందని మండిపడ్డారు. స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. డిసెంబర్ నెలలో జరిగే మహాసభలలో ప్రభుత్వ విధానాల పైన చర్చించి భవిష్యత్ కర్తవ్యాలపై తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మూడోజు కన కాచారి, తాటోజు రవీంద్ర చారి,కొమురవెల్లి కనకయ్య,పి.శ్రీనివాసు పాల్గొన్నారు.

ఇంచార్జ్ ఎంఈఓగా వరదరాజు బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు ఇంచార్జ్ ఎంఈఓగా రేబర్తి జడ్‌పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరదరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో పాఠశాలల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన వరదరాజును మద్దూరు కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రశేఖర్ శర్మ, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ఎందరికో ప్రాణదానం



- 30సార్లు రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్, దుబ్బాక

రక్తదానం చేసి ఆపదలో ఉన్న ఎందరికో ప్రాణదానము చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇస్తారిగల్ల పవన్ సేవలు ప్రశంసనీయమని దుబ్బాక ఎంఈవో ప్రభుదాస్, పలువురు కొనియాడారు. దుబ్బాక మండలం బల్వంతాపూర్ మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఇస్తరిగల్ల పవన్ బుధవారం సురభి మెడికల్ ఆసుపత్రిలో రక్తం అత్యవసరం ఉన్న రోగికి తన రక్తాన్ని అందించి రోగి ప్రాణాలు రక్షించాడు. ఐతే ఇప్పటికి వరకు 30 మందికి ఓ నెగిటివ్ రక్త గ్రూప్ రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడడంతో మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కమిటీ పవన్ ను, దళిత జర్నలిస్ట్ నాయకులు అభినందించారు.

మర్కుక్ ఎంఈవోగా ఎ.వెంకటరాములు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన ఎంఈవోగా ఎ. వెంకటరాములు బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ నూతన మాన వవనరుల భవనములో భాద్యతలు చేపట్టారు. ప్రభుత్వం అన్ని మండలాలకు ఎంఈవోలను నియమిస్తు మంగళవారం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు ఇక్కడ ఎంఈవోగా పని చేసిన ఉదయ భాస్కర్ రెడ్డి ములుగు ఎంఈవో విధులు నిర్వహించనున్నారు. మండలంలో దామరకుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గెజిటెడ్‌గా హెచ్ఎం విధులు నిర్వహిస్తున్న ఎ.వెంకట రాములుకు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలలో విద్యాభివృద్ధికి తవ వంతు తోడ్పాటును అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, మర్కుక్ గెజిటెడ్ హెచ్ఎం వెంకటేశం,పీఆర్టీయూ మండల అద్యక్ష,కార్యదర్శులు ఆర్.శ్రీనివాస్ రావు,తుమ్మ కుమార్,సీఆర్పీలు అంజమ్మ, నాయక్, వెంకటేష్, హరిబాబు, తదితరులున్నారు.

ముగిసిన ఎస్జీఎఫ్ క్రీడలు



నవతెలంగాణ-నంగునూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అండర్ -14, అండర్- 17 బాల బాలికలకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం సాయంత్రం ముగిశాయి. గత మూడు రోజుల నుంచి ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు ముగిశాయి. మూడో రోజు నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్‌లు కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఎస్జీఎఫ్ సెక్రటరీ జి. రాజమౌళి మాట్లాడుతూ మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, జి రమేష్, నాగార్జున రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, లలితా భవాని, జ్యోతి ,శారద,రాజ్ కుమార్, నరేష్, రాజు, రమేష్, సీఆర్పీలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు...కళాశాలకు మంచి పేరు

- ఇంటర్‌లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి
- కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

ఇంటర్‌లో విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి. కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని. కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి కోరారు, బుధవారం కళాశాలలో సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు వెల్కం పార్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి. కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంటారెడ్డి జనార్దన్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జీవో 25తో విద్య నిర్వీర్యం

- జీవో 25ను నిలుపుదల చేయాలి

నవతెలంగాణ-వర్గల్: ఉపాధ్యాయుల సర్దుబాటు పేరిట అశాస్త్రీయమైన నిబంధనలతో రూపొందించిన జీవో 25 ను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్టీయు రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు వర్గల్ మండలం లోని అన్ని ప్రాథమిక పాఠశాల ల ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్‌లు ధరించి విధులకు హాజరు అయి భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, మొహినుద్దిన్ లు మాట్లాడుతూ జీవో 25ను అమలు చేయటం వలన ప్రాథమిక విద్యారంగం నిర్వీర్యంగా మారే అవకాశం ఉందని, ప్రభుత్వ బడులలోకి వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి రాను ప్రభుత్వ పాఠశాలలు మూతపడే అవకాశం ఉందని, అందువల్ల వెంటనే జీవో 25ను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు

మండల విద్యాధికారుల నియామకం



- మిరుదొడ్డి మండల విద్యాధికారిగా ప్రవీణ్ బాబు

నవతెలంగాణ-మిరుదొడ్డి: దుబ్బాక నియోజకవర్గం లోని 8 మండలాలకు ఎంఈఓ (మండల విద్యాధికారుల) నియామకం అయినారు. విద్యా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం దుబ్బాక - జె. ప్రభుదాస్ హెచ్ఎం దుంపలపల్లి, అక్బర్ పేట భూంపల్లి - డి అంజయ్య హెచ్ఎం ఎనగుర్తి, మిరుదొడ్డి - జి. ప్రవీణ్ కుమార్ హెచ్ఎం మల్లుపల్లి, తొగుట - ఇ.నరసయ్య,హెచ్ఎం ఎల్లారెడ్డిపేట, దౌల్తాబాద్ - జి. కనకరాజు హెచ్ఎం తిరుమలాపూర్, రాయపోల్- ఎ. సత్యనారాయణ రెడ్డి హెచ్ఎం రామ్ సాగర్. చేగుంట - నీరజ, హెచ్ఎం చేగుంట నార్సింగి - రామకృష్ణ హెచ్ఎం నార్సింగి. విద్య అధికారులు నియామకమైనారు.

ముగిసిన పత్తి జిన్నింగ్ ఆన్లైన్ టెండర్లు

- ఇక మిగిలింది లైసెన్సుల పరిశీలన



నవతెలంగాణ-గజ్వేల్

పత్తి జిన్నింగు మిల్లులో పత్తి కొనుగోలుకు కావలసిన టెండర్లను ఆన్లైన్ దరఖాస్తుల కోరగా బుధవారంతో ముగిసింది. దీంతో లైసెన్సుల గడువు, మిల్లుల తనిఖీలు మిగిలి ఉన్నాయి. ప్రభుత్వం జిన్నింగ్ మిల్లులకు ఈసారి ఆన్లైన్ టెండర్లు గతంలో ఎన్నడు లేని విధంగా ప్రతి జిన్నింగు మిల్లులకు ఆన్లైన్ టెండర్లు కు ప్రభుత్వం భావించి టెండర్లను పిలిచింది. గతంలో కవర్ టెండర్లు పిలిచిన ప్రభుత్వం ఇప్పుడు ఆన్లైన్ టెండర్లను ఆహ్వానం పలికింది. చెల్లింపుల విషయంలో గత ప్రభుత్వానికి జిన్నింగు మిల్లుల ప్రతినిధుల మధ్య ప్రతిస్తంభన నెలకొనగా ఈసారి ఎలా ఉంటుందోనని కొంత ఆందోళన వ్యక్తం అవుతుంది. బకాయిలు దశలవారీగా చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పడంతో మిల్లర్లు జిన్నింగుకు ముందుకొచ్చినట్లు తెలుస్తుంది. సిద్దిపేట జిల్లాలో మొత్తం 26 జన్నింగ్ మిల్లులు ఉన్నాయి. స్థానికంగా జిన్నింగు మిల్లులు లేని సమయంలో ఇక్కడ కొనుగోలు చేసిన పత్తిని వ్యాపారులు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి ప్రాంతాలకు తరలించి జిన్నింగు చేయించేవారు. ఈ క్రమంలో రవాణా చార్జీల భారం పడేది. వ్యాపారులు రైతుల వద్ద పత్తిని తక్కువ ధరకే కొనుగోలు చేసేవారు. దీంతో రైతులకు తీవ్రంగా నష్టం జరిగేది. ప్రస్తుతం 24 జన్నింగ్ మిల్లులు మాత్రమే నడుస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు. రెండు మూత పడినట్లు వ్యాపారులు చెప్పారు. రైతులు పండించిన పత్తిని ఇక్కడనే జిన్నింగ్ చేయడం వల్ల రైతులకు రవాణా ఖర్చుల భారం పడడం లేదు. సిద్దిపేట జిల్లాలో ప్రస్తుతం 1.80 లక్షల ఎకరాల పత్తిని సాగుగాక దాదాపు 15 లక్షల క్వింటల్లా పత్తి దిగుబడి వస్తుందని రైతులు భావిస్తున్నారు. ప్రస్తుతం క్వింటాలకు. రు 9 వేల వరకు ధర పలుకుతుంది. పూర్తిస్థాయి పత్తి మార్కెట్ వచ్చే సమయానికి ఈ ధర ఉంటుందా లేదా అనేది ఇప్పుడే చెప్పలేనిది. సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటల్ కు మద్దతు ధర ఏ గ్రేడ్ కు రూ 7.521, బి గ్రేడ్ కు. రూ 71.21 మద్దతు ధర ప్రకటించింది. పత్తి చేతుకొచ్చే సమయానికి సీసీఐ కొనుగోలు కేంద్రం అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇదిలా ఉండగా రైతులను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇటీవల వ్యాపారులతో చర్చలు జరిపింది. సీసీఐ కొనుగోలు చేసిన పత్తిని జిన్నింగ్ వచ్చే క్రమంలో దాదాపు 5.50 క్వింటాళ్ల పత్తి క్వింటాళ్ల బెల్ చేసి ఇవ్వడంతో పాటు కొంత తరుగుపోవును మిగతా పత్తి క్వింటళ్ల బెల్ చేసి ఇవ్వడంతో పాటు కొంత తరుగుపోవు మిగతా పత్తి సీడ్ గింజలు ఇవ్వవలసి ఉంటుంది. ప్రభుత్వం అందుకు రూ.1200 చెల్లిస్తుందని వ్యాపారాలు తెలిపారు. కాగా జిన్నింగ్ మిల్లు లకు పత్తి తీసుకున్నందుకు ఆన్లైన్ టెండర్లు పిలవడంతో కొత్త చర్చకు దారితీస్తుంది.

వీఆర్ఏ కారుణ్య నియామకాలు చేపట్టాలి

- వీఆర్ఏ కారుణ్య నియామకాల సంఘం మండల అధ్యక్షులు పంగ స్వామి



నవతెలంగాణ- రాయపోల్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసినటువంటి జీవో ఎం.ఎస్ నెంబర్ 81, 85 ప్రకారం 3797 మంది 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు కారుణ్య నియామకాల చేపట్టాలని వీఆర్ఏ కారుణ్య నియామకాల సంఘం మండల అధ్యక్షులు పంగ స్వామి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో కారుణ్య నియామకాలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలు దాటిన వీఆర్ఏ వారసులు ఉన్నత విద్య అర్హతలు కలిగి ఉండి మా సేవలను ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రజల్లోకి తీసుకుపోవడానికి మా వంతు కృషి చేస్తున్నాం. జీవో వచ్చినప్పటి నుంచి వీఆర్ఏలు 265 మంది మరణించారు. అలాగే 25 మంది వారసులు కూడా మరణించారు. రాష్ట్రంలో గల 3797 మంది 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వకపోవడం వలన మా యొక్క కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసి మా కుటుంబాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుందర్, ప్రధాన కార్యదర్శి మన్నే శంకర్, జంగ రవి, గంగి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్ కమిటీతో మాలలకు అన్యాయం

- మాలల పట్ల వేసిన సబ్ కమిటీని వెంటనే రద్దు చేయాలి
- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు



నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తంకుమార్ రెడ్డి సబ్ కమిటీని రద్దు చేయాలని, సబ్ కమిటీతో మాలలకు అన్యాయం జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు అన్నారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ యొక్క కమిటీని రద్దు చేయకుంటే మాలల సచ్చిపోతారని అన్నారు. ఎస్సి వర్గీకరణ వ్యతిరేకపోరాట సమితికి మద్దతుగా ఏ ఒక్క పార్టీ కూడా ముందుకు రావడం లేదు అని మండిపడ్డారు. మాలలకు మద్దత్తు ఇచ్చే పార్టీ కి అధికారం లోకి వచ్చే విదంగా పనిచేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకపోరాట సమితి సీనియర్ నాయకులు బీమసేన, అస బాబు, జక్కుల రాజయ్య, మండల యాదగిరి, మండల సుమన్, మీందే రమేష్, మండల కుమార్ బక్కి చెంద్రం, జీడిపల్లి రమేష్, బక్కి నర్సింలు, బక్కి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

అస్తవ్యస్తంగా ఓటర్ల జాబితా

- తప్పుల తడకగా ఓటర్ల జాబితా

నవతెలంగాణ-మద్దూరు

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల వారీగా ఓటరు జాబితాలు తయారు చేయాలని. మండల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని అన్ని గ్రామాలలో వార్డుల వారిగా ఓటర్ల జాబితాను తయారు చేయడంలో ఎంపీడీవో, ఎంపీవో, పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఓటర్ల జాబితా తప్పులు తడకగా ముద్రించారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎంపీడీవో, ఎంపీవో, నిర్లక్ష్యం కారణంగా వార్డుల వారిగా ఉండే ఓటర్లు ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వివిధ వార్డులలో ఒకరికొకరు పొంతన లేకుండా ఓటర్ల జాబితా తయారు చేశారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓటర్ల జాబితా తయారీలో ఎంపీడీవో ఎంపీవో గ్రామాలలో ఉన్న బిఎల్ఓ లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వార్డుల వారిగా ఓటర్ల జాబితా తయారు చేయాలని, అలా చేయకుండా అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు ఓటర్ల జాబితా తయారు చేయడంతో మండల ఓటర్ల జాబితా మొత్తం తప్పులతడకగా తయారు చేయడం పట్ల ప్రజా ప్రతినిధులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల వివిధ పార్టీల అధ్యక్ష, కార్యదర్శుల ముందు ఓటర్ల జాబితా ప్రదర్శన చేయడంతో రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు, అందులో ఉన్న తప్పులను దొరకబట్టి అధికారులపై మండిపడ్డారు. అస్తవ్యస్తంగా ఉన్న ఓటర్ల జాబితాను వెంటనే సవరించి వార్డుల వారీగా సర్వే చేసి ఓటరు జాబితా సిద్ధం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు .లేనిపక్షంలో అధికారులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని మండల ప్రజలు తెలిపారు.

సంపూర్ణ రుణమాఫీ బాధ్యత ప్రభుత్వానిదే



నవతెలంగాణ-నంగునూరు

రైతులకు సంపూర్ణ రుణమాఫీ, రైతు భరోసాను వెంటనే అమలుకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో బుధవారం నిర్వహించిన రైతు సమావేశానికి నంగునూరు మండల రైతులు తరలివెళ్లారు. వరంగల్ లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేస్తూ నంగునూరు మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా నుంచి భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు మెతుకు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు సిద్దిపేటకు బయల్దేరారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి జీడిపల్లి రజినీకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, రైతు భరోసా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణ మాఫీని, రైతు భరోసాను వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సొసైటీ బలోపేతానికి రైతులందరి కృషి అవసరం

- సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

సొసైటీ బలోపేతానికి రైతులందరూ కృషి చేయాలని సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన రుణ మాఫీని అర్హులైన 266 మంది రైతులకు ఒక కోటి 22 లక్షల 64,610 అందజేశామని అన్నారు. రైతు ల బలోపేతానికి సొసైటీ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. సొసైటీ ఆధ్వర్యంలోని 501 మంది రైతు లు రుణమాఫీకి అర్హులని గుర్తించామని చెప్పారు. రుణ మాఫీ అయిన 266 మంది రైతులలో దాదాపుగా 170 మందికి ఒక కోటి 33 లక్షల రుణాలు అందించామని అన్నారు. సొసైటీలో కొత్తగా 24 మంది రైతులకు దాదాపు రూ. 13 లక్షల స్వల్పకాలిక రుణాలను అందించమన్నారు. ఈ రెండు నెలల కాలంలో ఎనిమిది లక్షల రూపా యల వరకు దీర్ఘకాలిక రుణాలను రికవరీ చేసి నట్లు పేర్కొన్నారు. రైతుల అవసరాల నిమిత్తం ఈ సీజన్లో 700 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందజేశా మని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కురుమ యాదగిరి, సీఈవో గంగారెడ్డి, డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, కార్యా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన తుర్కపల్లి పోచమ్మ, వట్టిపల్లి గ్రామానికి చెందిన అశోక్‌లు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు నాయకుల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి బాధితులు పోచమ్మ వైద్య ఖర్చులకు రూ.3 లక్షలు, అశోక్‌కు వైద్య ఖర్చులకు రూ.2.5 లక్షల ఎల్ఓసీలను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్త నరసింహ రెడ్డి, జగదేవపూర్ మాజీ సర్పంచ్ కరుణాకర్, డాక్టర్ యాదగిరి, మహ్మద్ భాష, అమర రాము, అజీజ్, జగదేవపూర్ యూత్ అధ్యక్షుడు దండే వెంకటేష్, నాయకులు రాజేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంకు రూ.50 వేల విరాళం



నవతెలంగాణ -నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం మీద గోపురం నిర్మాణం కొరకు బీఆర్ఎస్ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి రూ. 50 వేలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఏలా లత కృష్ణ, నాయకులు రవీందర్ రెడ్డి, నర్సింలు, పర్శరాములు, శ్రీను, నర్సింలు, నరేశ్ పాల్గొన్నారు.

దూల్మిట్ట ఇంచార్జ్ ఎంఈఓగా మీనాంజనేయులు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల ఇంచార్జ్ ఎంఈఓ గా బైరాన్ పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న మీనాంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం దూల్మిట్ట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఏ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఎంఈఓ ను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో శ్రమదానం



నవతెలంగాణ-మద్దూరు

స్వచ్చతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ వద్ద పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలు తమ ఇండ్ల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మాల కులస్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం మండల అధ్యక్షులుగా కృష్ణారెడ్డి



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండలం రెడ్డి సంఘం అధ్యక్షులుగా మన్నెం కృష్ణారెడ్డిని నియమించారు. బుధవారం జిల్లా అధ్యక్షులు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెడ్డి సామాజిక వర్గ సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తన మీద నమ్మకంతో నన్ను నియమించిన రాష్ట్ర జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

మండల విద్యాధికారికి సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

మండల విద్యా అధికారిగా నియమితులైన మర్కుక్ మండల ఎంఎన్వో వెంకట్ రాములు ను బుధవారం పీఆర్టీయూ మర్కుక్ మండల శాఖ మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించిన విద్యాధికారి ఉదయ భాస్కర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మర్కుక్ మండల శాఖ అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి తుమ్మ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షాబుద్దీన్ , సీనియర్ నాయకులు రమణారావు, గణేష్ , మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ ఎంఐఎస్ లు, సిఆర్పిలు ,తదితరులున్నారు.

దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన చెరుకు



నవతెలంగాణ-తొగుట

దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను బుధవారం కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రతిష్టాత్మకంగా సభ్యత్వ నమోదు

- వర్గల్ మండల బీజేపీ అధ్యక్షులు టేకులపల్లి బాల్ రెడ్డి



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు మండల శాఖ అధ్యక్షులు టేకులపల్లి బాల్రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మీనాజీపేట్, అనంతగిరిపల్లి, నాచారం, మజీద్ పల్లి గ్రామాల పరిధిలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే గజ్వేల్ నియోజకవర్గాన్ని ముందు ఉంచాలనే లక్ష్యంతో విస్తృతంగా సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. యువత, మహిళలు, రైతులు, చిరు వ్యాపారులు, నిరుద్యోగుల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంపరి రమేష్, తిరుపతిరెడ్డి, కుమ్మరి రమేష్, కాయిత రాజు, డ్యాగ శ్రీకాంత్ తో పాటు ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి



నవతెలంగాణ-వర్గల్

సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి అంక్షారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదుపై రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన స్పందనను ఆమె సీఎం దృష్టికి తెచ్చారు. సంక్షేమ పథకాల పట్ల యువత నుంచి మంచి స్పందన వచ్చిందని సీఎం దృష్టికి తెచ్చారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి అంక్షా రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు పట్ల ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధి వేం నరేందర్ రెడ్డి, మీడియా విభాగం ఇన్చార్జి అయోధ్య రెడ్డి, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ హుస్నాబాదే లక్ష్యం

- తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలి
- కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్




నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించి స్వచ్ఛ హుస్నాబాద్ లక్ష్యంకు సహకరించాలని మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని రెండవ వార్డులో ఇంటింటికి తిరుగుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్వాల్మెంట్ ఆఫీసర్ రవి, వార్డ్ ఆఫీసర్ శంకర్ ,ఆర్‌పీ శ్రీలత ,ఆశ కార్యకర్త జాల వాణి, అంగన్వాడీ టీచర్ జాల సరిత పాల్గొన్నారు.

కమిషన్ చైర్మెన్ అవమానంకు బాధ్యులు మంత్రి, కలెక్టర్

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఇన్ చార్జి మంత్రి కొండసురేఖ పాల్గొన్న జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధిపత్య కులాలకు చెందిన మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ ,ఎమ్మెల్సీల నెమ్ ప్లేట్ బోర్డు లకు గారు పెట్టి దళితుడైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నెమ్ ప్లేట్‌కు గారు పెట్టకపోవడం జిల్లా మంత్రి, కలెక్టర్, జిల్లా అధికారుల అధిపత్యకుల అహంకారానికి నిదర్శనమని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను అవమానించిన జిల్లా కలెక్టర్, అధికారుల పై క్రమశిక్షణ చర్యలు తీసుకొవాలన్నారు. ఒక దళిత నేత అగ్రకులాల పక్కన కూర్చొవడం జీర్ణించుకొలేకపొవడం సిగ్గు చెటన్నారు.ఈ నిర్లక్ష్య, వివక్ష వైఖరిపై జిల్లా మంత్రి, కలెక్టర్, అధికార యంత్రాంగం బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరిగితె సమావేశాలను అడ్డుకొని అగ్రకుల మంత్రుల, ఎమ్మెల్యేల, అధికారుల నెమ్ ప్లేట్లను ధ్వంసం చేయాల్సి వస్తాదని హెచ్చరించారు. మధ్యాహ్నం తర్వాత సామాజిక మాధ్యమంలలో నిరసన వ్యక్తం కావడంతో నెమ్ ప్లేట్ ను మార్చారాన్నారు.

నవతెలంగాణ
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 26 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

గజ్వేల్ రింగ్ రోడ్డును పూర్తి చేయండి

- సీపీఐ(ఎం) పట్టణ నాయకులు వెంకటాచారి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మున్సిపాలిటీ చుట్టూ రింగ్ రోడ్డును పూర్తి చేయాలని సీపీఐ(ఎం) పట్టణ నాయకులు వెంకటాచారి డిమాండ్ చేశారు. బుధవారం పెండింగ్ లో ఉన్న రింగ్ రోడ్డు సంగాపూర్ సమీపంలో రోడ్డుపై నిలిచి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా పనులు పూర్తి చేయగా పెండింగ్లో ఉంటున్నాయని అన్నారు. రింగ్ రోడ్డు పూర్తి కాకపోవడంతో గజ్వేల్, సంగాపూర్, ప్రజ్ఞాపూర్ ,గజ్వేల్, ముట్రాజ్ పల్లి, గౌరారం, గజ్వేల్, సిద్దిపేట ప్రయాణికులకు ఇబ్బందులు వస్తున్నాయని పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చుట్టూ రింగ్ రోడ్డు పూర్తయితే సమస్య పరిష్కారం అవుతుందని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన ఆవేదన చెందారు. ముట్రాజ్ పల్లి, సంగాపూర్ గ్రామాల మధ్యన నివసిస్తున్న మల్లన్న సాగర్ నిర్వాసితులు పనులు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ రాత్రిపూట ద్విచక్ర వాహనాలకు, పాదాచారులకు ఇబ్బందుల అవుతున్నాయని ఆయన అన్నారు. నిర్వాసితుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలని ఆయన కోరారు. వెంటనే పనులు పూర్తిచేసి సమస్యను పరిష్కరించాలన్నారు.

ఇళ్ల స్థలాల కొరకు మంత్రికి వినతి



నవతెలంగాణ-దుబ్బాక

తమకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయ,అటవీ శాఖ మంత్రి, సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖను దుబ్బాక జర్నలిస్టులు బుధవారం సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సీహెచ్.రాజమల్లు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న తాము సొంత స్థలాలు లేక అద్దెకు ఉంటున్నామని.. దుబ్బాక జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే అందజేస్తామని చెప్పారన్నారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి కొండా సురేఖకు,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కు,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో ఎస్.బాల్ లింగం, ఎన్ బాలరాజు, కే.స్వామి, డీ.యాదగిరి, కే.సుధాకర్, జీ.కళ్యాణ్, ప్రసాద్, మహేందర్ పలువురున్నారు.

స్వేచ్ఛ హాస్పిటల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) అర్బన్ మండల నాయకులు కొండం సంజీవ్ కుమార్




నవతెలంగాణ-సిద్దిపేట

స్వేచ్ఛ హాస్పిటల్లో దండు రేణుక పేషంటు కడుపులో నొప్పి తో చికిత్స కోసం హాస్పిటల్ లో చేరిందని, గర్భసంచి ఆపరేషన్ చేయాలని కుటుంబీకులతో చెప్పి, ఆపరేషన్ డాక్టర్ అందుబాటులో లేక స్టాఫ్తో ఆపరేషన్ చేయించారని ఆ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) అర్బన్ మండల నాయకులు కొండం సంజీవ్ కుమార్ అధికారులను కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ ఫెయిల్ కావడంతో, హుటా హుటినా పేషెంట్ కుటుంబ సభ్యులకు చెప్పకుండానే మెడికేర్ రీచ్ హాస్పిటల్లో అడ్మిట్ చేశారని, అక్కడ చికిత్స పొందుతూ రేణుక కన్నుమూశారని అన్నారు. రేణుక మృతికి కారణమైన స్వేచ్ఛ హాస్పిటల్ సిబ్బందిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, హాస్పిటల్ గుర్తింపు రద్దు చేయాలని, డీఎంహెచ్ఓ స్పందించి హాస్పిటల్ మీద చర్యలు తీసుకోవాలని కోరారు.

దొడ్డు వరి ధాన్యంకు బోనస్ 500 ఇవ్వాలి

- విద్య వైద్యం పారిశుద్యం పై దృష్టికి సాధించాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం దొడ్డు వరి ధాన్యంకు సైతం రూ.500 బోనస్ ఇవ్వాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా అభివృద్ధి, సంక్షేమం పై ఇంచార్జి మంత్రివర్యులు కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశం లో దుబ్బాక సమస్యలపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గళ మెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ కు సంబంధించి అత్యవసర పనులు చేయాలి అంటే బడ్జెట్ లేదంటున్నారని, వెంటనే బడ్జెట్ కేటాయించాలని, గ్రామాల్లో లూజ్ పోల్స్ సమస్య తీర్చటానికి, అదనపు పోల్స్ వేయటం, అవసరమైన చోట, స్విచ్లు ఏర్పాటు చేయాలని కోరారు. వైద్య , ఆరోగ్య శాఖ కు సుస్తి చేసిందని, పర్యవేక్షణ చేయాలని, దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో డెంటల్ విభాగంలో అవసరమైన పరికరాలు వెంటనే సమకూర్చాలని కోరారు. చెట్ల కోత మూలంగా తిండి కోసం కోతులు గ్రామాల్లోకి వొస్తున్నాయని, కోతుల బెడద నివారణకు అడివిలో పండ్ల మొక్కలు నాటాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం సమస్యలు కనిపిస్తున్నాయని, ప్రజలు జ్వరాల భారిన పడుతున్నారని, పారిశుధ్యం నిర్వహణ తో పాటు గ్రామాలలో రోడ్ల పక్కన చుట్టూ క్లీన్గా ఉంచాలని కోరారు.

పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఏర్పాటు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక, కుకునూరుపల్లి మండలాల పీఆర్టీయూ మండల శాఖ కార్యవర్గాలను బుధవారం ఏర్పాటు చేశారు. కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం జరిగిన సమావేశంలో రెండు మండలాలకు చెందిన కార్యవర్గాలను ఏర్పాటు చేశారు. కొండపాక మండల అధ్యక్షుడిగా రామచంద్ర రెడ్డి, మహదేవ్ రాజు, కుకునూరు పల్లి మండల అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి , ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శశిధర శర్మ, ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ పీఆర్టీయూ విద్యారంగ సమస్యలపై పోరాడుతుందన్నారు. జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, అలాగే ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేకంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్లో ఉన్న డీఏ లను విడుదల చేయాలని 317 జీవో సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు నర్రా భాస్కర్ రెడ్డి, పురుమాండ్ల రామచంద్రారెడ్డి, లక్కిరెడ్డి విజయ శుభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా మహిళ మృతి



నవతెలంగాణ - కొండపాక

కొండపాక మండలం అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తేలు మహేశ్వరి 40 అనే మహిళ కు జ్వరం రావడంతో ఈనెల 19న దుద్దెడలోని ఆర్.ఎం.పి వద్ద చికిత్సకు వెళ్లారు. తిరిగి మంగళవారం వంటిమామిడి ఆర్విఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. కాగా ఆర్.ఎం.పి వైద్యుని చికిత్స వికటించడం వల్లనే అనారోగ్యానికి గురైందని మృతురాలి భర్త నర్సింలు హైదరాబాదుకు వెళ్లిన సమయంలో ఆరోపించాడు. ఆర్ఎంపి వైద్యుని ఆసుపత్రి ముందు వేసి ఆందోళన కు ప్రయత్నం చేస్తున్న క్రమంలో విషయం తెలుసుకున్న పోలీసులు వెళ్లకుండా చూశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతురాలి భర్త నర్సింలు అనారోగ్యంతోనే మృతి చెందినట్లు ఫిర్యాదు చేసినట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

తప్పిపోయిన పాపను అప్పగించిన మున్సిపల్ జవాన్లు


- సానిటరీ జవాన్లను అభినందించిన మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-సిద్దిపేట

కోమటి చెరువు పరిసర ప్రాంతాలకు చెందిన 3 ఏళ్ల పాప పట్టణ గర్ల్స్ హై స్కూల్ ఆవరణలో తప్పిపోయి కూర్చొని ఏడవడాన్నీ గమనించిన మున్సిపల్ జవాన్ భాను శివ, మల్లేశం పాప దగ్గరికి వెళ్లి తన సమాచారాన్ని అడగగా, తాను ఏమి చెప్పకపోవడంతో, వారు ఆ పాప కు తిను బండారాలు, త్రాగునీటిని అందించారు. ఆ క్రీడా ప్రాంగణంలోకి వచ్చిన మరో పాప ఆ చిన్నారిని గుర్తుపట్టి వారి అమ్మ తమ ఇంటి ప్రక్కన ఇంటిలో పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తుందని తెలపగ, వెంటనే జవాన్లు ఇంటి యజమాని వద్దకు పాపను తీసుకవెళ్లి పాప తండ్రి యొక్క ఫోన్ నెంబర్ సేకరించి ఫోన్ చేసి రప్పించి, పాపను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. దీనితో ఆ పాప తల్లిదండ్రులు మున్సిపల్ సానిటరీ జవాన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు జవాన్ మల్లేశం, భాను శివకి ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు.

ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన తాళ్లపల్లి పర్శరాములు(40) తాగుడుకు బానిసై భార్యతో గొడవ పడి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పర్శ రాములు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గత సంవత్సరం నుంచి మద్యానికి బానిసై ఏమీ పని చేయకుండా తిరుగుతున్నాడు. ఈ విషయంలో 20 రోజుల క్రితం భార్య వాణి తో గొడవపడి కొట్టాడు. దాంతో ఆమె పుట్టింటికి జప్తి నాచారం వెళ్లిపోయింది. పరశురాములు ఈనెల 21న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదుతో త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి తల్లి, ముగ్గురు కుమారులు ఉన్నారు.

ఎస్హెచ్ఎస్ ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



నవతెలంగాణ-సిద్దిపేట

స్వచ్ఛతాహి సేవలో భాగంగా గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులచే స్వచ్ఛత హీ సేవ అను ఆకారంలో(ఎస్ హెచ్ ఎస్) కూర్చోబెట్టి, ప్రతిజ్ఞ చేయించినట్లు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు తడి పొడి చెత్తల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

గురుకులాల ఉపాధ్యాయుల సమస్యల కొరకు మహాధర్నా

- టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి టి.యాదగిరి



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలో ఐదు రకాల సొసైటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 28న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నాను నిర్వహించడం జరుగుతుందని టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి తెలిపారు. బుధవారం పట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను , మైనారిటీ గురుకుల బాలుర కళాశాలను, మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలను సందర్శించి, 28న జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 700 గురుకుల పాఠశాలలను ఒకేసారి అద్దె భవనాల్లో ప్రారంభించడం వలన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అద్దె భవనాలో విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు లేకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దశలవారీగా గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క సొసైటీలో ఉపాధ్యాయులకు సంబంధించిన నిబంధనలు ఒక్కొక్క విధంగా ఉండటం వలన ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే అన్ని గురుకులాలను ఒకే గొడుగు కిందికి తెచ్చి కామన్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ మైనార్టీ గురుకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి ఆటంకంగా మారిన జీవో నెంబర్ 16 ను వెంటనే రద్దుచేసి, పాఠశాలల పని వేళలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:30గంటల వరకు గతంలో మాదిరిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని గురుకులాల ఉపాధ్యాయులు 28న హైదరాబాదులో నిర్వహించే మహా ధర్నాకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ ఎండి లతీఫ్, మైనారిటీ గురుకులాల ప్రిన్సిపాల్స్, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రేషనలైజేషన్ జీవో అశాస్త్రీయం

- జీవోను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలి
- టీపీటీఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షులు తాళ్ల నాగరాజు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించిన రేషనలైజేషన్ జీవో 25 పూర్తిగా అశాస్త్రీయమైనదని, వెంటనే జీవోను ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షులు తాళ్ల నాగరాజు అన్నారు. బుధవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, ఉ పాధ్యాయ విద్యారంగ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటు కు సంబంధించి రేషనలైజేషన్ జీవో 25 ను విడుదల చేసిందని గుర్తుకు చేశారు. 60 మంది విద్యార్థులకు ఇద్దరు, 90మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు ఉండాలనేది ఈ జీవో సారాంశమన్నారు. ఇది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసివేసి ప్రైవేటు పరం చేయడంలో కుట్రలో భాగంగానే విడుదల చేశారన్నారు. .ప్రభుత్వం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని పోస్టును మంజూరు చేసి, ప్రతి తరగతికి ఒక టీచర్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. 317 జీవో బాధితులకు వెంటనే న్యాయం చేయాలన్నారు.భార్య భర్తల బదిలీలు చేపట్టాలి అని, పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల వివిధ రకాల ఆర్థిక బిల్లులను,డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన కార్యదర్శి గోక విద్యాసాగర్ మాట్లాడుతూ పిఆర్సి నివేదికలను వెంట నే తెప్పించుకొని అమలుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు బి.రాజులు, పంబాల ఎల్లయ్య, పావగారి పాపిరెడ్డి, జిల్లెల్ల శ్రీనివాస్ యాదవ్, పురాణం శ్రీనివాస్, పాల్గొన్నారు.

కార్యకర్తలపై దాడి చేస్తే సహించేది లేదు

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడి చేస్తే సహించేది లేదని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలో ఇటీవల ఇరువర్గాల ఘర్షణలో గాయపడ్డ బీఆర్ఎస్ యూత్ నాయకులు అవుశెర్ల కిషోర్, వెంకటేష్ లను బుదవారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల పై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడి విషయంలో పోలీసులు పక్షపాత ధోరణితో కాకుండా సాక్షల ఆధారంగా కేసులు నమోదు చేయాలని పోలీసులను కోరారు. అనంతరం పట్టణ కేంద్రంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సందర్శించి క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప- శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్ మంగోలు చంటి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాల్ నర్సయ్య, బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు, శివ గారి అంజయ్య, కామల్ల అనిల్, పచ్చిమడ్ల సాయి పాల్గొన్నారు.

ఆర్టిజన్ కన్వర్షన్ తర్వాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలి

- తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేసీ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి రామాగౌని రవికుమార్ గౌడ్



నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్రంలో ఉన్న విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ చేయకుండా జేఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయరాదని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి రామాగౌని రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్ కన్వర్షన్ చేసే వరకు జేఎల్ఎం సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ చేయకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం ఆర్టిజన్ల రెగ్యులరైజేషన్ పేరుతో కాలయాపన చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను పక్కనపెట్టి జేఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు. అదే జరిగితే ప్రస్తుతం పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరికీ తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కావున ఆర్టిజన్ కార్మికులందరికీ ముందుగా కన్వర్షన్ చేసి , వారి విద్యా అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని, విద్యుత్ యజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం భోజన విరామ సమయంలో కార్పొరేట్ ఆఫీస్ ముందు మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ మహా ధర్నాకు ఆర్టిజన్ ఉద్యోగులందరూ యూనియన్లకు అతీతంగా వచ్చి విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

జననీతో అధిక దిగుబడులు



నవతెలంగాణ-చేర్యాల

జనని సీడ్స్ పత్తి విత్తనాలతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని జనని సీడ్స్ జోనల్ మేనేజ ర్ పూల శివ కోటేశ్వరరావు తెలిపారు. చేర్యాల మండల పరిధిలోని కమలాయపల్లి గ్రామంలో బుధవారం పాగాల నర్సింహారెడ్డి రైతు పొలం లో జననీ సీడ్స్ వారి ఆకాష్ బిజీ 11 ప్రతి విత్తనం గూర్చి 400 మంది రైతులతో వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మాట్లాడుతూ ఆకాష్ బిజి11 వర్షాభావ పరిస్థితులను తట్టుకొని నిటారుగా పెరిగి కాయ లావుగా ఉంటుందని, చెట్టుకు 70 నుంచి 80 కాయల వరకు కాస్తుందని అన్నారు. బెట్ట పరిస్థితిలోనూ తట్టుకొని పచ్చదోమ, తెల్ల దోమ నుంచి రక్షిస్తుందని తెలిపారు. కాయలో గింజ శాతం ఎక్కువ ఉండి ప్రత్తి బరువు గా ఉంటుందని, ప్రత్తి తీయడానికి సులువు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వాస శంకర్ రావు ,కంపెనీ డిస్ట్రిబ్యూటర్ మాత భువనేశ్వరి సీడ్స్ అండ్ పెస్టిసైడ్ సిద్దిపేట డీలర్ సతీష్ ,కంపెనీ ఏరియా మేనేజర్ నీరుడి కనకయ్య, కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వరి, పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని కొండపాక, మర్పడగ గ్రామాల్లో పలు రైతులకు చెందిన పత్తి వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. గజ్వేల్ ఏడీఏఎల్ బాబు నాయక్ మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ కలిసి వివిధ రైతులకు సంబంధించిన పత్తి వరి పంటలను పరిశీలించారు. ఆగస్టు చివర వారంలో సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలకు చీడపీడల బెడద పెరిగిందన్నారు. నివారణ కోసం వారు రైతులకు తగు సూచనలు చేశారు. వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులుకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 13:0:45 వేసుకోవాలని అలాగే పత్తిలో రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఉండటంతో వాటికి ఇమిడాక్లో పెడ్ ఏనభై ఎం ఎల్ ఎకరానికి డిఫెంతిరోన్ 250 గ్రాములు ఎకరానికి వేసుకోవాలని సూచించారు. అలాగే వరిలో ఆశించే వరి కంకి నల్లికి ఓవరాన్ 100 ఎం ఎల్ ఎకరానికి వాడాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు ఉన్నారు.

నేటి భిక్షాటన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-సిద్దిపేట

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లను ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ, ప్రభుత్వానికి నిరసనగా సిద్దిపేట జిల్లావ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం భిక్షాటన చేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రశాంత్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా బిక్షాటన కార్యక్రమాన్ని జయప్రదం విద్యార్థులను కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు మొండిచేయి చూపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదేవిధంగా నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోవటం లేదని, జిల్లా వ్యాప్తంగా బిక్షాటన కార్యక్రమానికి పిలుపునిచ్చామని అన్నారు.

బ్రతికినంత కాలం గురువుల ప్రభావం ఉంటుంది

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ - సిద్దిపేట

మనుషులు బ్రతికినంత కాలం తల్లిదండ్రుల యొక్క ప్రభావం, గురువుల యొక్క ప్రభావం ఉంటుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గురువందనం కార్యక్రమానికి హరీశ్ రావు హాజరై ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది ప్రభుత్వ, ప్రయివేటు అని తేడా లేదని, పిల్లలు గురువును గురువులాగే చూస్తారు తప్ప ప్రయివేటు పాఠశాల గురువు, ప్రభుత్వ పాఠశాల గురు అని చూడరని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత పిల్లల మీద చెరగని ముద్ర ఎవరు వేస్తారు అంటే అది గురువులేనని అన్నారు. ఈ మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయివేటు ఉపాధ్యాయులను చాలా తక్కువ చేసి మాట్లాడారనీ అన్నారు. 25 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివితే, 35 లక్షల మంది పిల్లలు ప్రయివేట్ పాఠశాలల్లో చదువుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా మీరు ప్రభుత్వ పాఠశాలలు మెరుగుపరచండి కానీ, ప్రయివేట్ పాఠశాల ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఒకరిని మెచ్చుకోవడానికి ఇంకొకరిని కించపరచాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే స్కూళ్లలో డ్రగ్స్ తీసుకోవడం ప్రారంభమైందని, ఉపాధ్యాయులు జాగ్రత్తగా ఉండాలని, అలాంటి విద్యార్థులకు గుర్తించి, వారి బాధ్యతను గుర్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జేఏసీతో చక్రధర్కు ఎలాంటి సంబంధం లేదు

- రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని వ్యక్తి గతంగా వాడుకుంటే ఊరుకోం
- డివిజన్ సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు తాడెం ప్రశాంత్, చందా శ్రీకాంత్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవిన్యూ డివిజన్ జేఏసీ తో బైరవబట్ల చక్రధర్కు ఎలాంటి సంబంధం లేదని, రెవిన్యూ డివిజన్ ఉద్యమాన్ని వ్యక్తి గతంగా వాడుకుంటే ఊరుకునేది లేదని డివిజన్ సాధన సమితి అధ్యక్ష,కార్యదర్సులు తాడెం ప్రశాంత్,చందా శ్రీకాంత్ హెచ్చరించారు. చేర్యాల మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చేర్యాల,మద్దూరు, దూళ్మిట్ట,కొమురవెల్లి మండలాల ప్రజలు ఆత్మ గౌరవ అస్తిత్వ పునాదుల మీద పుట్టిన ఉద్యమం చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు పడుతున్న బాధలను దృష్టిలో పెట్టుకొని 2018 లో యువకుల మదిలో మెదిలి రెవెన్యూ డివిజన్ సాధన సమితి అనే సంఘాన్ని స్థాపించి మొదలైన ఉద్యమమని, అలా మొదలైన ఉద్యమం ఉధృతం చేసే క్రమంలో అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలు, విద్యార్థి, కుల సంఘాలను ఒకతాటిపైకి తెచ్చి చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీగా ఏర్పాటుచేసిన ఘనత సాధన సమితిదేనని అన్నారు. ఉద్యమ క్రమంలో జేఏసీ చైర్మెన్గా చక్రధర్ ను అఖిల పక్షం ఆధ్వర్యంలో నియమించామని, అయితే ఆయన జేఏసీ పేరుమీద డివిజన్ అంశానికి సంబంధంలేని కార్యకలాపాల్లో తల దూర్చుతున్నాడని ఆయనను తొలగించి జేఏసీ చైర్మెన్ గా డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ను నియమించామని తెలిపారు. అప్పటినుంచి గత సాధారణ ఎన్నికల వరకు పరమేశ్వర్ ఆధ్వర్యంలోనే రెవెన్యూ డివిజన్ ఉద్యమ కార్యచరణ కొనసాగిందని, ప్రస్తుతం పరమేశ్వర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం వల్ల జేఏసీకి చైర్మెన్ లేదని తెలిపారు. రెండు నెలల నుంచి నూతన చైర్మెన్ ఎన్నిక కోసం కసరత్తు జరుగుతుందని, త్వరలోనే చైర్మెన్ ను ఎన్నుకొని ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. సమావేశంలో సాధన సమితి సభ్యులు బిజ్జ రాము, పోతుగంటి ప్రసాద్, రాళ్లబండి భాస్కర్ పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయం పేరు మార్పు చేయరాదు

- మంత్రి కొండా సురేఖకు వినతి



నవతెలంగాణ-సిద్దిపేట

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చవద్దని జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు అయిత రత్నాకర్, జిల్లా అధ్యక్షులు కాచం నవీన్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్ రావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్ర ఆర్య వైశ్య మహా సభ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును తొలగించి సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాలయం పేరు పెట్టుటకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడంతో తెలంగాణ రాష్టంలోని ఆర్య వైశ్యుల మనోభావాలు దెబ్బతింటునాయని, పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయానికి అలాగే పేరును కొనసాగించాలని అన్నారు. భాష ప్రాతిపదికపై రాష్ట్రాలు ఏర్పాడాలని అమరణ నిరాహార దీక్ష చేపట్టి, తెలుగు రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడి పేరును విశ్వవిద్యాలానికి తొలగించాలని చూస్తే ఉమ్మడి రాష్ట్రాల ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని, పొట్టి శ్రీరాములు పేరును అలాగే కొనసాగించాలని కోరారు. సురవరం ప్రతపురెడ్డి చేసిన సేవలకు గుర్తుగా మారేదైన ప్రాజెక్టుకు ఆయన పేరు రాష్ట్ర ప్రభుత్వం పెట్టాలని కొరరు. తమ కోరికను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి పునర్ ఆలోచించాలని, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహా సభ జిల్లా ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి తణుకు ఆంజనేయులు, జిల్లా యూత్ అధ్యక్షులు రావికంటి చంద్రశేఖర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పుల్లరి శివ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పాండురంగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హరినాథ్, జిల్లాలలోని వివిధ మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

-ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండల నూతనంగా నియామకమైన ఎంఈఓ అంజా గౌడ్ని శాలువాతో సన్మానం చేసి స్వాగతం పలికరు. విద్యార్థులు మంచి మార్గం ఎంచుకోవడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మరువలేని ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ఎం రాజేందర్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట ఎంఈఓగా రాజా ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ఇంది రానగర్ ప్రభుత్వ పాఠ శాలలో పనిచేస్తున్న రాజా ప్రభాకర్ రెడ్డిని సిద్దిపేట అర్బన్ మండల ఎంఈఓ గా నియమిస్తూ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత ఆరు సంవత్సరాలుగా సిద్దిపేట అర్బన్ ఎంఈఓ గా పనిచేసిన యాదవ రెడ్డి చిన్నకోడూర్ కు బదిలీపై వెళ్లారు.

మూఢనమ్మకాలను విశ్వసించవద్దు

- ఆకట్టుకున్న సాధన సురుల విన్యాసాలు




నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గ్రామపం చాయతీ కార్యాల యం వద్ద సాధన సురులు బుధవారం మూఢనమ్మకాలపై విన్యాసాలను ప్రదర్శించారు. అనంతరం వారు మాట్లాడు తూ మంత్రాలు తంత్రాలు లేవని మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు విశ్వసించవద్దన్నారు. పద్మశాలీలు ఇచ్చే పారితోషకాన్ని తీసుకొని గ్రామీణ ప్రాంతాలలో విన్యాసాలు చేస్తుంటామన్నారు. మనిషి నెత్తిపైన పొయ్యిపెట్టి నిప్పు కాల్చడం, నీటిలో పొడి పసుపును వేసి పొడిగా తీయడం, రాళ్లను దేవత మూర్తులుగా మార్చడం వంటి ప్రదర్శనలతో గ్రామస్థులను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో సాధన సురుల కళాబృందం అధ్యక్షుడు కొక్కుల రమేష్, యువజన సంఘం అధ్యక్షుడు నరేష్, గంజి శంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య



నవ తెలంగాణ- గజ్వేల్

సుప్రీం కోర్ట్ పిలుపు మేరకు గజ్వేల్ కోర్ట్ ఆవరణంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మండల్ లీగల్ సర్వీస్ చైర్మెన్ సౌమ్య పాల్గొని పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి వరకు స్వచ్ఛతా హి సేవ, పరిశుభ్రతే సేవ అనే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. స్వచ్ఛతా కార్యక్రమాలను వేగవంతం చేయాలని అన్ని స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు అందరిని కోరారు. ఈ కార్యక్రమ ంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి, న్యాయవా దులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబో యిని నర్సింహులు, కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహాచారి, యామిని, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలోని మహా లింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తంగళ్ల పల్లి రేణుక దేవీ మురళీ మోహన్ దంపతులు రూ.1.75 లక్షలు విరాళంగా అందజేశారు. (చింతగట్టు) స్వామి వారి గర్భగుడి తలుపులు ముఖ ద్వారంనకు సంబంధించిన పూర్తి నిర్మాణ వ్యయం కోసం విరాళ డబ్బులు వినియోగించనున్నట్లు మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు.

నేడు దుబ్బాకకు జిల్లా ఇన్చార్జి మంత్రి రాక



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర అటవీ,దేవదాయ శాఖ మంత్రి,సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ నేడు దుబ్బాక పట్టణ కేంద్రానికి విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్, మండలాధ్యక్షులు నర్మెట యేసురెడ్డి, కొంగర రవి తెలిపారు. బుధవారం దుబ్బాక లో వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యమకారుల ఫోరం వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-చేర్యాల

సికింద్రాబాద్ లో ఈ నెల 27 న నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) ఆరవ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని కాంగ్రెస్ బీసీ, మైనార్టీ నాయకులు అంబటి అంజయ్య గౌడ్, ఎండీ. జహీరోద్దీన్ కోరారు. చేర్యాల మండల కేంద్రంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమకారులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ వార్షికోత్సవానికి మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్, టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, సిద్ధిపేట జిల్లా నాయకుడు పెంటం స్వామి హాజరవుతున్నారని పేర్కొన్నారు.అనంతరం టీ యు ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారులకు ఘనంగా ఆత్మీయ సన్మానం జరుగుతుందని తెలిపారు. ఉద్యమ కారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, నెలకు రూ. 25 వేల పెన్షన్, ఐడి కార్డులు , ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రులను కోరనున్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పల్లాకు ధన్యవాదాలు

- బీఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి చందు

నవతెలంగాణ-చేర్యాల

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజక వర్గంలోని చేర్యాల మున్సిపాలిటీ, చేర్యాల,కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాలకు సంబంధించిన అంశాలతో పాటు చేర్యాల రెవెన్యూ డివిజన్, సివిల్ జడ్జి కోర్టు, ఐనాపూర్ 33/11కెవి సబ్ స్టేషన్, కడవేర్గు వంతెన నిర్మాణం, చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మందుల కొరత మద్దూరు లో పేదలకు సంబంధించిన ప్లాట్ల గూర్చి చర్చించడం పట్ల బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

- బీజేపీ మండల అధ్యక్షుడు అన్నసరం సురేష్ గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మండలం పరిధిలోని రాఘా వాపూర్ గ్రామంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం బీజేపీ మండల అధ్యక్షులు అన్నసారం సురేష్ గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి జ్ఞాపకార్థం చెట్లు నాటారు. అనంతరం గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురవేయాలని దీనికి ప్రతి ఒక్కరు కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు తిరుమల్ రెడ్డి, జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు నవీన్ , త్రిలోచన్ రెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జి కమ్మ శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు, బీజెవైమ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకల్ ఎన్నికల్లో జెండా ఎగుర వెయ్యాలి

- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటరమణ

నవతెలంగాణ-గజ్వేల్



లోకల్ ఎన్నికల్లో జెండా పాతే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటరమణ, జస్వంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రజల వద్దకు వెళ్తున్నామని వారు చెప్పారు. అంతేకాకుండా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నమన్నారు. ఇతర పథకాలు ప్రజలకు అవగాహన కల్పించి రానున్న ఎన్నికల్లో పార్టీ జెండాలు ఎగర వెయ్యాలని భావిస్తున్నట్లు చెప్పారు. అన్ని స్థానాల్లో పార్టీ గెలిపించేందుకు క్యాడర్ను అప్రమత్తం చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బారు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-గజ్వేల్



సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం సచివాలయంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఆయన కూతురు సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి కలిశారు. నియోజకవర్గంకు సంబంధించిన పలు విషయాలను చర్చించినట్లు నవ తెలంగాణతో తెలిపారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి ఇతర చేపట్టబోయే పనులపై సీఎం దృష్టికి తీసుకుపోయినట్లు ఆయన పేర్కొన్నారు.

గజ్వేల్లో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో బీజేపీ కార్యాలయంలో బీజేపీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీ జే పీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ ఏకాత్మ మానవవాదం ప్రతిపాదించి సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికే ప్రభుత్వ పథకాల మొదటి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ భావనను రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మర్యంటి ఏగొండ, గజ్వేల్ పట్టణ బీ జే పీ ఉపాధ్యక్షులు నాయిని సందీప్, మాద్గురి నర్సింహా, చెప్యాల వెంకట్రెడ్డి, బీజేపీ నాయకులు వేణుగోపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పీసీసీని కలిసిన గజ్వేల్ నాయకులు

నవతెలంగాణ-గజ్వేల్



నూతనంగా ఎంపికైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ను బుధవారం గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ మండలంలో పార్టీని బలోపే తం చేయాలని సూచించినట్లు ఆయన చెప్పారు. రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించినట్లు గజ్వేల్ మహేష్ తెలిపారు.

సంఘానికి కుర్చీలు, టెంట్ అందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన మొదుంపల్లి రాజు, సంపత్ కుమార్ వారి తండ్రి మల్లయ్య జ్ఞాపకార్థం సుమారు 20 వేల విలువైన కుర్చీలు, టెంట్ స్థానిక అంబేడ్కర్ యువజన సంఘానికి అందజేసినట్టు బుధవారం భూపెందర్ తెలిపారు. ఈ సందర్భంగా యువజన సంఘం ఆధ్వర్యంలో సహాయం అందజేసిన ఇరువురు కుమారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం

- గజ్వేల్ ఏఎంసీ సన్మాన, ప్రమాణ స్వీకారానికి హాజరవుతా
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-గజ్వేల్

పుణ్యక్షేత్రాల్లో భక్తుల సౌకర్యాలు కల్పనకు పెద్దపీట వేస్తుండగా, తెలంగాణ తిరుపతి యాదగిరిగుట్ట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ శివారులో గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట వద్ద భక్తులకు మెరుగైన వసతులు కల్పించే క్రమంలో 200 గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తుండగా, కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో రాయగిరి వద్ద 20 ఎకరాల విస్తీర్ణంలో, రూ 43 కోట్ల వ్యయంతో వేద పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సన్మాన మహోత్సవానికి హాజరు కానున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ ఛైర్మెన్ గాడిపల్లి భాస్కర్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జిలు హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ బాధ్యులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, న్యాయవాది సాజిద్ బేగ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలి

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రాం ప్రతినిధి స్రవంతి అన్నారు. సిద్దిపేట బాలుర ఉన్నత పాఠశాల లో టెక్ మహీంద్రా ఫౌండేషన్, సహాయక ట్రస్ట్, సైన్స్ అకాడమీ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని టెక్ మహీంద్రా ఫౌండేషన్ కోఆర్డినేటర్ సుమన్ తో కలిసి బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధన సాగితే ఉన్నత స్థాయి వరకు వారిలో అన్ని అంశాలు సులభంగా నేర్చుకోగలుగుతారన్నారు. ఆ ఉద్దేశంతోనే ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో జరుగుతున్న కార్యశాల చాలా ఉత్సాహవ ంతంగా జరుగుతోందని వారు పేర్కొ న్నారు. సైన్స్ అకాడమీ హైదరాబ ాద్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు హైదరాబా దులో మాత్రమే నిర్వహించే వారమని, మొదటి సారిగా హైదరాబాదు బయట సైన్స్ కార్యశాల నిర్వహించినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆసక్తికర బోధనకు ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఆసక్తి మేరకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సందర్భంగా ప్రోగ్రాం నిర్వాహకులు స్రవంతి, సుమన లను ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బేతి భాస్కర్, రిసోర్స్ పర్సన్స్ రేవతి ,అమీర్ పాల్గొన్నారు.

రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి

- మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి డిమాండ్
- ఇండియన్ బ్యాంకు వద్ద రైతుల ఆందోళన
- బ్యాంక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన బీజేపీ శ్రేణులు



నవతెలంగాణ-బెజ్జంకి

అర్హులైన రైతులందరికి వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల పరిధిలోని తోటపల్లి ఇండియన్ బ్యాంకు వద్ద రూ.2 లక్షల రుణమాఫీ వర్తించని రైతులు చేపట్టిన ఆందోళనలో బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి బీజేపీ శ్రేణులతో కలిసి రైతుల రుణమాఫీ సమస్యను బ్యాంక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడారు. అర్హులైన రైతులకు రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తోందని పెద్దిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేయాలని లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని పెద్దిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంతకుముందు గ్రామంలో బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు అధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మాజీ మంత్రి ఇనుగాల పద్దిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి అనిల్ రావు,మండల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను మరిచిన కాంగ్రెస్

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ- గజ్వేల్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కళ్యాణ్కర్ నర్సింగారావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కళ్యాణ్ లక్ష్మి, షాదు ముబారక్, తులం బంగారం ఇంకా అమలు చేయడం లేదన్నారు.గతం ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కులను సకాలంలో అందించి ఆదుకున్నారని ఆయన గుర్తు చేశారు. లబ్దిదారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మర్చిపోయినట్లు విమర్శించారు. మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీను, సోషల్ మీడియా ప్రెసిడెంట్ కరీం భాయ్, చింత శ్రీను, స్వామి , మామిడి రాములు, నవాజ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకోవాల్సిన వయసులో మద్యం

- ప్రేమ బానిసవుతున్న వైనం
- ప్రీట్టి పట్టినట్లుగా వివరిస్తున్న తల్లిదండ్రులు





నవతెలంగాణ-మిరుదొడ్డి

చౌటుప్పల్ ఆటలతోనూ హాయిగా గడపాల్సిన బాల్యం పక్కదారి పడుతుంది. విద్యార్థులు జల్సాకు అలవాటు పడి తల్లిదండ్రుల వద్ద డబ్బులు తీసుకుని మద్యానికి బానిసలవుతున్నారు. డబ్బులు తల్లిదండ్రుల వద్ద చదువుకునే తీసుకొని జలసాలు చేస్తున్నారు. చితుపై సిద్ధ పెట్టాల్సిన చిన్నారులు దావతుల పేరుతో మోజులు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు వయస్సుతో సంబంధం లేకుండా మద్యానికి బానిసలు అవుతూ సినిమాలు సెల్ ఫోన్ల మాయలో పడి ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ప్రేమ పేరుతో సెల్ ఫోన్ ద్వారా చాటింగ్ చేస్తూ వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. చిన్న వయసులో స్నేహితులతో కలిసి విందులు చేయడం వలన విలాసవంతమైన జీవితం విందులతో చిన్నపిల్లల జీవితాలు మార్పుకు మొదలవుతుందన్నారు. నేటి చిన్నారులకు తమ తమ పనుల్లో బిజీగా మారిన తల్లిదండ్రులు పిల్లల గురించి పట్టించుకోకపోవడంతో వారు పెద్దల మాటను పట్టించుకోవడం లేదు. తెలిసి తెలియని స్కూల్ వయసులోనే విద్యార్థులు ప్రేమ వేలల్లో పడి చుక్కుంటున్నారు. ఆన్లైన్ క్లాస్లో పుణ్యమా అని విద్యార్థులకు సెల్ ఫోన్ కొనివ్వడంతో వారు చాటింగ్ చేస్తూ బడి వయసులోనే ప్రేమ వలయాల్లో చిక్కుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోయి పెళ్లిదాకా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది. 15 ఏళ్లలో వారు సైతం మద్యం సిగరెట్లు తాగుతూ బర్త్డేల పేరుతో రోడ్డుపైన ఎక్కి జలసాలకు బానిసలు అవుతున్నారు.

ఎద్దల భయం లేకపోవడమే కారణం...!

గతంలో గురువులు తల్లిదండ్రుల అంటే పిల్లలు భయపడేవారు. ప్రస్తుతం తల్లిదండ్రులు అధికారం చేయడంతో తల్లిదండ్రులంటే చిన్నారులకు భయం లేకపోయింది ఉపాధ్యాయ విద్యార్థులను ఏమన్నా అంటే తల్లిదండ్రులు వెళ్లే గొడవ చేస్తారని ఉపాధ్యాయులు కూడా పిల్లలను మందలించడం లేదు విద్యార్థులు ఉపాధ్యాయ మాటలు కూడా వినకపోవడంతో ప్రతిరోజు బడి ఈడు పిల్లలు కూడా ఉపాధ్యాయుల మాట వినకుండా పెడచెవి పెడుతున్నారు.

విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయొద్దు..!



విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారి ప్రవర్తన పట్ల తగు జాగ్రత్తలు పాటించాలి ముఖ్యంగా కళాశాల విద్యార్థులు బైకులు సెల్ఫోన్లో వల్ల ఎక్కువగా వారి విద్యకు దూరమవుతున్నారు విద్యార్థులు తప్పనిసరిగా ఉన్నత చదువులు చదివి మంచి మార్గాన్ని ఎంచుకునే విధంగా తల్లిదండ్రులు ఇంటి వద్ద విద్యార్థులకు తగు సూచనలు తెలపాలి. ప్రతి విద్యార్థి మంచి మార్గం ఎంచుకోవాలంటే తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి మంచి మార్కులు వచ్చే విధంగా ఉపాధ్యాయుల పట్ల తగు సూచనలు తీసుకుంటూ విద్యార్థులను మంచి మార్గం ఎంచుకునేలా చూడాలి. ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రేమ పేరుతో విద్యార్థుల పట్ల తప్పుదారి పట్టడం సరికాదు విద్యార్థులు మంచి మార్గం ఎంచుకునే విధంగా చూడాలి.

-పోలీస్ కమిషనర్ సిద్దిపేట అనురాధ

వ్యవసాయ శాఖ అధికారులకు ఘన సన్మానం

నవతెలంగాణ-రాయపోల్



దుబ్బాక డివిజన్ వ్యవసాయ శాఖలో గత కొన్ని సంవత్సరాలుగా విధు లు నిర్వహిస్తూ రైతు లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఎన్నో సేవలందించిన వ్యవసాయ శాఖ అధికారులు బదిలీపై వెళ్లడం బాధాకరమని దౌల్తాబాద్ మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రం రైతు వేదికల బదిలీపై వెళ్లిన వ్యవసాయ అధికారులకు ఘనంగా సన్మానం చేసి వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక డివిజన్ వ్యవసాయశాఖ ఏడిఏ శ్యామ్ సుందర్, దౌల్తాబాద్ మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు, ముభారస్ పూర్ ఏఈఓ ప్రవీణ్ లు చాలా రోజుల నుంచి మండల వ్యాప్తంగా రైతులకు ఎల్లప్పుడూ అందుబా టులో ఉంటూ ఉత్తమ సేవలం దించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా వీరు ముగ్గురు బదిలీ కావడం బాధాకరమన్నారు. వారికి ఘన సన్మానం చేసి వీడ్కోలు పలకడం జరిగిందన్నారు. అలాగే వారి స్థానంలో నూతనంగా వచ్చిన ఏడిఏ మల్లయ్య, దౌల్తాబాద్ మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఏఈవోలు శిరీష, సునందదేవీ లను దౌల్తాబాద్ మండల ఫెర్టిలైజర్ అసోసిషన్ తరుపున సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు నాగప్ప, లాలు, శ్రీనివాస్, సతీష్, నాగిరెడ్డి, శ్రీనివాస్, స్వామి, సుమన్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, ప్రవీణ్, దుర్గా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పు హర్షణీయం

- జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు



నవతెలంగాణ-గజ్వేల్

సుప్రీం కోర్టు ధర్మాసనం బాలల హక్కులపై, లైంగిక వేధింపులపై తీర్పు హర్షణీయం అని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జస్ట్ రైట్స్ సంస్థ ఢిల్లీ వారు సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ ఆధారంగా సుప్రీంకోర్టు ధర్మాసనం జడ్జిమెంట్ని ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లలకి సంబంధించిన పోర్నోగ్రఫీ ఇంటర్నెట్ ద్వారా పిల్లల లైంగిక, అసభ్య ఫొటోలు, వీడియోలు, బ్రౌసింగ్లు డౌన్లోడ్ చేసినా, చుసినా, ప్రోత్సహించిన కూడా ఫోక్స్ చట్టం నేరం, వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటారన్నారు. ఇది పోక్సో ప్రకారము నేరము. కాబట్టి ఈ చట్టం దేశం మొత్తము అమలు చేయబడుతుంది అన్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన ఉత్తర్వులు దేశం అన్ని కోర్టులకు చేరుతుందన్నారు. సంచలనమైన తీర్పు హర్షించదగినది ఇది బాలలకు ఒక వరంగా చెప్పవచ్చు అన్నారు. ఎందుకంటే ఈ పోర్నోగ్రఫీ అంతర్జాలంలో చూసి చాలామంది బాలల పైన లైంగిక వేధింపులు, లైంగిక చర్యలు హత్యలు ఎన్నో హింస కార్యక్రమాలు జరుగుతున్న అన్నారు. ఇప్పటివరకు దీని మీద ఏ రకమైన చట్ట చట్టము లేకపోవడం వీటికి హద్దు లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రకారం ఇటువంటి చర్యలకు ఎవరు పూనుకున్న వారిపైన, చట్టరీత్యా చర్యలు తీసుకుంటారన్నారు. బాలల ఉపయోగకరమైన ఈ జడ్జిమెంట్ ను ప్రజలు పిల్లల బాగు కోరే ప్రతి ఒకరు హర్షించదగ్గ విషయం అన్నారు.

మాలమహానాడు నూతన కార్యవర్గ ఎన్నిక



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామ మాలమహానాడు నూతన కమిటీ కార్యవర్గ ఎన్నిక నిర్వహించినట్టు మండలాధ్యక్షుడు ర్యాకం రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన గ్రామాధ్యక్షుడిగా మైల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా గడ్డం సుధాకర్,పబ్బతి బాబు, ప్రధాన కార్యదర్శిగా పబ్బతి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా బిట్ల మల్లేష్, బోలుమల్ల రాజు కోశాధికారిగా గడ్డం శ్రీధర్,కార్యవర్గ సభ్యుల ఎన్నికైనట్టు ర్యాకం రాజు పేర్కొన్నారు.

మండల కమిటీలోకి..

కల్లేపల్లి గ్రామానికి చెందిన పబ్బ తి రమేష్, పబ్బతి రాజు, సోషల్ మీడియా సెక్రెటరీ మీసాల రమేష్ లను మాలమహానాడు మండల కమిటీలోకి నూతన కార్యవర్గ సభ్యులుగా నియామకం చేశామని రాజు తెలిపారు.

కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోతాం

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోతామని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ నాయకులు సురేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించేలా చూస్తామని ఆయన అన్నారు. హామీలు ఒక్కొక్కడిగా అమలు అవుతున్నాయని ఆయన చెప్పారు. మహిళలకు బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేస్తుందన్నారు. రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కాంగ్రెస్కే దక్కిందన్నారు. రైతు సంక్షేమనికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు.

చైర్మెన్ కుర్చీ దక్కేది ఎవరికి..?

- గజ్వేల్ వర్సెస్ హుస్నాబాద్




నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పదవికి కాంగ్రెస్ నాయకులు పోటీ పడుతున్నారు. జిల్లాలో 26 మండలాలు ఉండగా ఇందులో హుస్నాబాద్, బెజ్జంకి, అక్కన్నపేట, కోహెడ మండలాలు నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగాపాత కరీంనగర్ నుంచి సిద్దిపేట జిల్లాలో చేర్చడం జరిగింది. అయితే హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ప్రస్తుతం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శాసనసభ్యులు కొనసాగుతున్న నేపథ్యంలో సిద్దిపేట జిల్లా గ్రంధాలయం చైర్మెన్ పదవిని హుస్నాబాద్ కు తీసుకపోయేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదేమి నాలుగు మండలాలకే సిద్దిపేట జిల్లాలో ఉన్న మిగతా 22 మండలాలు గజ్వేల్ , సిద్దిపేట దుబ్బాక, చేర్యాల ప్రాంతంలో ఉన్నాయి. అయితే గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పదవి గజ్వేల్ ప్రాంతానికి దక్కాలని స్థానిక నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి మాత్రం చైర్మెన్ పదవి విషయంలో జోక్యం చేసుకోదని గజ్వేల్ నేతలకు సూచిస్తున్నట్లు తెలిసింది. చైర్మెన్ పదవిపై గజ్వేల్ చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, ఇతర నాయకులు పదవిని ఆశిస్తున్నారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ పదవిని ఆశించిన నాయిని యాదగిరి కి దక్కకపోవడంతో గ్రంథాల య సంస్థ చైర్మెన్ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్య నాయకుల దృష్టి కూడా ఈ విషయాన్ని తీసుకుపోయినట్లు తెలుస్తుంది. సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సైతం ఆశపడుతున్నట్లు వినికిడి. అయితే గజ్వేల్, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుల మధ్యన గట్టి పోటీ ఉందని చెప్పాలి. సిద్దిపేట జిల్లాలో కేవలం హుస్నాబాద్ కు చెందిన నాలుగు మండలాలే ఇక్కడ ఉండడం ఆ పదవి అడగడం అక్కడి నాయకులకు తగదని గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నాయకులు వాదిస్తున్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఈ పదవిని గజ్వేల్ ప్రాంతానికి దక్కే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. గజ్వేల్ నుంచి ఇద్దరు నాయకుల పేర్లు పరిశీలన ఉన్నట్లు తెలిసింది. సిద్దిపేట నియోజకవర్గం చెందిన నాయకులు సైతం జిల్లా కేంద్రం పదవి కాబట్టి తమకే కావాలని పట్టుబడుతున్నట్లు కూడా సమాచారం. మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్కు చెందిన నాయకులకు భరోసా ఇచ్చినట్లు తెలుస్తుంది. హుస్నాబాద్ కు మంత్రి పదవి ఉన్నందున గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పదవి ఇస్తే ఒకే పక్క పెద్ద ప్రోటోకాల్ ఉన్నదని విమర్శలు వస్తాయని భావించి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకుపోయే అవకాశం కనిపిస్తుంది.మరిన్ని పదవులకు త్వరలోమోక్షం సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ నియోజకవర్గంలో కొండపోచమ్మ, లక్ష్మీనరసింహ స్వామి, ఆత్మ కమిటీ డివిజన్, కొండపాక, వంటిమామిడి చైర్మెన్ పదవులకు నాయకులు ఎదురుచూస్తున్నారు. పార్టీలో నెలకొన్న అంతర్గత మనస్పర్ధలతో జాప్యం జరుగుతున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు కొత్తకు లేదు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్
- మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల దేవేందర్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ సంబరాల పేరుతో నాలుగు సంవత్సరాలుగా మున్సిపాలిటీలో అనేక అవినీతి అక్రమాలకు దొంగ బిల్లులు పెట్టకపోతే గత కమిషనర్ గణేష్ రెడ్డి పై దుబ్బాక ఎమ్మెల్యే దాడి చేయించి, అవినీతిని పెంచి పోషించారని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు కొత్తకు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల దేవేందర్ అన్నారు. బుధవారం సీఎస్ఆర్ దుబ్బాక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దుబ్బాక ఎమ్మెల్యే మున్సిపాలిటీలో బతుకమ్మ సంబరాలు,హరితహారం పేరుతో చైర్మెన్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. అవినీతి బిల్లులు మంజూరు చేయకపోతే కమిషనర్ పైన ఎమ్మెల్యే దాడి చేయించారని ఆరోపించారు. కొత్త ప్రభాకర్ రెడ్డి కి నిజంగా దుబ్బాక మున్సిపాలిటీ ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే దుబ్బాక మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపైన విచార కోడి కత్తి,మద్యం ,డబ్బులు పంచిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీని, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ జిల్లానాయకులు మల్లు గారి చంద్రారెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉషయ్య గారి రాజిరెడ్డి, మున్సిపాలిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్, తోట్ల. చెంద్రం తదితరులు ఉన్నారు

నవతెలంగాణ

యోగా శిక్షకుల పోస్టులకు నేడు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజల ఆరోగ్య సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆయుష్మాన్ఆరోగ్య మందిర్‌లో యోగా శిక్షణ ఇవ్వడానికి కాంట్రాక్టు పద్ధతిన యోగా శిక్షకులను నియమించనున్నట్టు ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారిణి నర్మదా తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్‌లో నేటి ఉదయం 10:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంటర్వ్యూలు ఉంటా యన్నారు. జిల్లాలో 15 మేల్స్, 15 ఫిమేల్స్ మొత్తంగా 30 పోస్టులను నియమి స్తామన్నారు. మరిని వివరాలకు https://ayush.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

ప్రజలు లేని ప్రజా వేదిక

బిడెకన్నె ఫీడర్ చానల్ పనుల్లో రూ.35,900 అక్రమాలు

సామాజిక తనిఖీలో వెలుగు చూసిన వైనం



నవతెలంగాణ-ఝరాసంగం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో పారదర్శకత కోసమే ప్రభుత్వం ప్రతీయేడు క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీ చేపట్టి సామాజిక తనిఖీ ప్రజావేదికలలో ప్రజల ముందు వివరాలు వెల్లడించడం జరుగుతుంది. కానీ ఇందుకు భిన్నంగా ఝరాసంగం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజలు లేకుండానే ఉపాధిహామి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ బృందంతోనే సరిపెట్టారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీలలో ఉపాధిహామి కింద చేపట్టిన వివిధ పనులకు సంబందించిన అంశాలపై గత 15 రోజులుగా ఆడిట్ నిర్వహించారు. ఉపాధి కూలీలకు వేతనాల రూపంలో రూ. 8,23,04,032 చెల్లించగా మెటీరియల్ కింద రూ. 19,41,485 ఖర్చు చేయడం జరిగింది. వీటిపై సామాజిక ఆడిట్ చేసిన తనిఖీ బృందం ప్రజాదర్బార్‌లో వివరాలు వెల్లడించారు. మాచునూర్ గ్రామానికి చెందిన రైతు ఉపాధి ద్వారా తన పొలంలో మామిడి మొక్కలు నాటుకున్నాని సంవత్సరం నుండి ఈసీ రికార్డు చేయకుండా బిల్లులు చెల్లించక తిప్పుతున్నాడని అధికారుల దృష్టికి తీసువచ్చాడు. ఏపీడీ బాల్రాజ్ స్పందిస్తూ.. వారంరోజుల్లో రికార్డు చేసి బిల్లులు చెల్లించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని ఈసీ ని హెచ్చరించారు. బిడకన్నె గ్రామంలో ఫీడర్ ఛానల్ పనిలో పొడువు,వెడల్పు,లోతు రికార్డు చేసి పేమెంట్ చేయాల్సి ఉండగా పొడువు,వెడల్పు రికార్డు చేసి రూ. 35900 ల బిల్లులు చెల్లించడం జరిగిందని బీఆర్పీ వివరించారు. అదే గ్రామంలో డైవర్షన్ ఛానల్ పనిలో బిల్లులు ఎక్కువ చెల్లించారన్నారు.మస్టర్లో కూలీల సంతకాలు లేక న్నా పేమెంట్ చేస్తున్నారని వారు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు మాస్టర్లో సంతకాలు పెట్టడంలేదని చెప్పగా ఉపాధిహామి పథకం బాధ్యత కాదను కుంటున్నారా? అని ఏపీడీ ప్రశ్నించారు. ప్రభుత్వం 2014లోనే పంచాయతీ కార్యదర్శులను భాగస్వాములను చేస్తూ సర్క్యులర్ జారీచేసిందని గుర్తుచేశారు. ఇలా పునరావృతం అయితే చర్యలు తప్పవన్నారు.ఏ గ్రామంలో కూడా సిటిజన్ బోర్డులు,గ్రీవెన్సెల్లు లేవని తనఖీ బృందం వివరించారు. ఉపాధిహామి పథకంలో పంచాయతీలో ఏడు రిజిస్టర్లు నిర్వహించాలని కాని పూర్తి స్థాయిలో నిర్వహించడం లేదన్నారు. ప్రతినెలా రోజ్గార్ దీవస్ నిర్వహించడం లేదన్నా రు.మస్టర్లో సంతకాలు లేకున్నాపనికి హాజరు కాకున్నా పేమెంట్ జరిగినట్టు గుర్తించడం జరిగిందని తనఖీ బృందం వెల్లడించారు.కార్యక్రమంలో ఎస్యూ సీఏ శ్రీలత,ప్లాంటేషన్ మేనేజర్ మనికుమార్,ఏపీఓ నాగేశ్వరావు, క్యూసీఏ సుభాష్, ఎంపీడీఓ సుధాకర్,ఏపీఓ రాజ్కుమార్, డీఆర్పీ శ్రీకాంత్,బీఆర్పీలు,పంచాయతీ కార్యదర్శులు,ఎఫ్ఏలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువ రైతు కుక్కల రాజు మృతి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

బోరు మోటార్ వద్ద స్టార్టర్ డబ్బాలోని ఫీజు వైర్ సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు వైర్ తగిలి ఓ యువరైతు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ సమీవుద్దీన్, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కప్రాయిపల్లి గ్రామానికి చెందిన కుక్కల రాజు (28) పొలం వద్ద మోటార్ వద్దకు వెళ్లి స్టార్టర్ డబ్బాలోని ఫీజు వైరు సరి చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. సమీప పొలంలోని రైతు వచ్చి చూడగా రాజు అప్పటికే మృతి చెందినట్టు కుటుంబ సభ్యులకు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సమీవుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించారు. మృతునికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు

పర్యావరణానికి "వయ్యారి భామ" ప్రమాదకరం



నవతెలంగాణ - నార్సింగి



"వయ్యారి భామ" ఈ పేరు వినగానే అందరికీ సినిమా పాటలలో హీరోయిన్ అందాన్ని హీరో పొగుడుతున్న దృశ్యం గుర్తుకు వస్తుంది. కానీ, "వయ్యారి భామ" అనేది అతి ప్రమాదకర కలుపుమొక్క అని దాని వల్ల పంటలకే కాకుండా, మనుష్యులకు, జంతువులకు అన్నింటికీ ప్రమాదము అన్న విషయం కొద్ది మందికే తెలుసు. ఈ మొక్క నిత్యం మనకు మన చుట్టు పక్కల కనిపిస్తూనే ఉంటుంది. చూడడానికి ప్రత్యేకమైన ఆకులతో, తెల్లటి చిన్న చిన్న పూలతో ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ కలుపు మొక్క చూడడానికి ఎంత ఆకర్షణీయంగా ఉంటుందో అంతే ప్రమాదకారి. దీని దుష్ప్రభావాల నుంచి పర్యావరణాన్ని, మనల్ని, జంతువులను కాపాడాల్సిన భాధ్యత మనందరిది. అసలు ఈ వయ్యారి భామ మొక్క మన దేశానిది కాదు. వయ్యారి భామ శాస్త్రీయ నామం "పార్థీనియం హిస్టరోఫోరస్". దీని ప్రస్థానం మొదటగా అమెరికా లోని ఉష్ణ ప్రాంతంలో మొదలయ్యింది. అక్కడి నుంచి మన దేశానికి దిగుమతి అయిన ఆహార ధాన్యాలతో పాటు 1956 లో దీని దిగుమతి జరిగింది. అనంతరం మన దేశం లోని మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాలలో 1973 లో కనుగొన్నారు. భారత దేశం తో పాటు ఆస్ట్రేలియా, ఆఫ్రికా లోని కొన్ని ప్రదేశాలు ఈ కలుపు మొక్క బారిన పడ్డాయి.

పంటలు నాశనం

వయ్యారి భామ అత్యంత ప్రమాదకర కలుపు మొక్క. నేలను లోతుగా తవ్వినా, ఇతర రకాలుగా మానవ ప్రమేయానికి లోనైన నేలపై ఎక్కువగా ఇది మొలుస్తుంది. ఇది మొలిచిన చోట్ల పంట ఎదుగుదల పై దీని ప్రభావం వల్ల పంట దిగుబడి తగ్గి రైతులకు నష్టాలు కలిగిస్తుంది. పత్తి, మొక్కజొన్న, గోధుమ, మల్బరీ తోటలు, పూల తోటలు, మామిడి, కూరగాయల తోటలలో ఎక్కువగా పెరిగి, పంటలకు వేసిన ఎరువుల సారాన్ని పీల్చేస్తూ 40 శాతం పంట దిగుబడిని తగ్గించి రైతులకు నష్టాన్ని కలిగిస్తుంది. వయ్యారి భామ స్రవించే కొన్ని రకాల రసాయనాల వలన పంటల ఎదుగుదల నశిస్తుంది. దీని పూవుల నుంచి వచ్చే పుప్పొడి రేణువులు టమోటా, వంకాయ, మిరప మొక్కల పై పడి ఆయా పంటల పూవులు, పిందెలు రాలిపోతాయి. కొన్ని రకాల తెగుళ్లను కలగజేసే వైరస్ దీని పుప్పొడి లో ఉండడం తో తామర పురుగులు గాలి ద్వారా వ్యాపిస్తాయి. పక్వానికి వచ్చిన వయ్యారి భామ విత్తనాలు సూక్ష్మంగా ఉండి గాలి ద్వారా సుమారు 3 కిలోమీటర్ల వరకు విస్తరించి అక్కడ మొలకెత్తుతాయి.

మనుషులకు, జంతువులకూ ప్రమాదకరం

ఈ వయ్యారి భామ కలుపు మొక్క వల్ల మనుష్యులకూ, జంతువులకు చాల ప్రమాదం. దీని వల్ల మనుషులలో ఎగ్జిమా, హైఫివర్, ఉబ్బసం, బ్రాంకైటిస్ లాంటి వ్యాధులు వస్తాయి. దీని ఆకులు చర్మానికి తగిలితే తామర, పుప్పొడి పీలిస్తే జలుబు, కళ్ళు ఎర్ర బడడం, కను రెప్పలు వాపు లాంటి ఇబ్బందులు కలుగుతాయి. పశువులలో వయ్యారి భామ స్పర్శ వలన జంతువుల వెంట్రుకలు ఊడిపోవడం తో పాటు హైపర్ టెన్షన్ పెరుగుతుంది. జంతువులు సాధారణంగా ఈ మొక్కను తినవు, పొరపాటున గడ్డితో పాటు తిన్నట్లయితే వాటి పాలని త్రాగిన వారి జ్ఞాపకశక్తి దెబ్బతినే అవకాశం ఉంది. ఈ రకం మొక్కలు పర్థీనియం, హైస్టరీన్, హైమెనిన్, ఎంబ్రోసిక్ అనే రసాయనాలు విడుదల చేయడం వలన పశువుల జీర్ణ వ్యవస్థ, కిడ్నీ, లీవర్, అన్న వాహిక, శ్వాస క్రియలు దెబ్బతింటాయి. చివరికి మృత్యు వాత పడే అవకాశాలు ఉన్నాయి.

నివారణ సాధ్యం

పంట పొలాల్లో మొలిచిన వయ్యారి భామ పూత పూయక ముందే వేర్ల తొ సహా పీకి బురదలో తొక్కి వేయాలి. అనంతరం నీరు పెడితే బాగా మురిగి పచ్చ రొట్టె ఎరువుగా మారుతుంది. లేదా ఇది పూత దశకు రాకముందే వేళ్లతో సహ పీకి తగల బెట్టాలి. కలుపును కాల్చుతున్నప్పుడు వచ్చే పొగకు దూరంగా ఉండాలి. తంగేడు చెట్లు ఉన్న ప్రాంతంలో ఈ మొక్క మొలవదు, దీనిని నివారించే శక్తి తంగేడు మొక్కకు మాత్రమే ఉంది. పొలాల గట్లు, బంజరు భూముల్లో తంగేడు చెట్లను తొలగించకూడదు. ఈ కలుపు మొక్క పూత దశకు రాకమునుపే 10 లీటర్ల నీటికి 5 కిలోల ఉప్పు కలిపి ద్రావణాన్ని పిచికారి చేయాలి. అలా చేస్తే వయ్యారిభామ కలుపు మొక్కలు మొలవవు. వయ్యారి భామ కలుపు మొక్కల పై క్షేత్ర స్థాయి లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, రైతులకు అవగాహన కల్పిస్తున్నాము.



విజృంభణ, నార్సింగి క్లస్టర్.
వ్యవసాయ విస్తరణ అధికారిని

యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-తూప్రాన్

వినాయక నిమజ్జనంలో తాగి ఆడవద్దని తల్లిదండ్రులు కుమారున్ని మందలించడంతో మనస్తాపం చెంది యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ శివానంద్, కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఘనపూర్ గ్రామంలో ఈ నెల 22వ తేదిన జరిగిన వినాయక నిమజ్జనంలో జంగం వంశీ మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొన్నాడు. మద్యం సేవించి ఆడొద్దని తల్లిదండ్రులు జంగం బాలమణి, మల్లేష్‌లు కుమారుడు వంశిని మందలించారు. దీంతో మనస్తాపం చెందిన వంశీ తన ఇంట్లోనే చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే వంశీని కుటుంబ సభ్యులు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం మేడ్చల్‌లోని మెడినోవా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున వంశీ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివానంద్ తెలిపారు.

లారీని ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే తన కుమారుడు మృతి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

హవేలీ ఘనపూర్ మండలం ఔరంగాబాద్ శివారులో ప్రధాన రహదారిపై లారీ డ్రైవరు ఇండికేటర్ వేయకుండా ఆగి ఉండడంతో అర్ధరాత్రి ఆటో ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. హవేలీ ఘనాపూర్ ఏఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చిన్న చింతకుంట గ్రామానికి చెందిన గామన్న గారి నరేష్ గౌడ్ (35) మృతి చెందాడు. నరేష్‌గౌడ్ కామారెడ్డి నుంచి పాల ప్యాకెట్లు తీసుకొని మెదక్ పరిసర ప్రాంతాల్లో సరఫరా చేసుకునేవాడు. అర్ధరాత్రి మండల పరిధిలోని ఔరంగాబాద్ శివారులో బీటి రోడ్డుపై సిమెంటు లోడుతో ఆగి ఉన్న లారీ డ్రైవర్ ఎలాంటి ఇండికేటర్ వేయకుండానే రోడ్డుపై లారీని ఆపడంతో ఆటో డ్రైవర్‌కు కనిపించకపోవడంతో ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరేష్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తమ కుమారుని మరణానికి కారణమైన లారీ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ రాజు తెలిపారు.



గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణతో త్వరితగతిన సమస్యల పరిష్కారం

గ్రామ మంచినీటి సహాయకుల 4 రోజుల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో మిషన్ భగీరథ ఎస్సీ ఎన్ రఘువీర్

నవ తెలంగాణ-పటాన్ చెరు

గ్రామ మంచినీటి సహాయకులకు గ్రామాలలో పరితగతిన సమస్యలు పరిష్కారం అవుతాయని మిషన్ భగీరథ ఎస్సీ ఎన్ రఘువీర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన గ్రామ మంచినీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మిషన్ భగీరథ ఎస్సి రఘువీర్ మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చిన్న చిన్న సమస్యలు తలెత్తిన పుడు మంచినీటి సహాయకులే మరమ్మత్తులు చేసుకునే విధంగా ఈ శిక్షణ ఎంతో తోడ్పడుతున్నట్లు చెప్పారు. నాలుగు రోజులపాటు ఇచ్చే ఈ శిక్షణ తరగతుల మొదటి రోజు హ్యాండ్ పంప్స్ రెండవ రోజు వాటర్ క్వాలిటీ, మూడవరోజు పైప్లైన్ డీకేజీ అరికట్టడం, నాలుగో రోజు వాటర్ పంప్ సెట్‌లపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పటాన్ చెరు నియోజకవర్గంలో చిన్న గ్రామ పంచాయితీ లో ఒక్కరు, పెద్ద గ్రామ పంచాయితీలో ముగ్గురు చొప్పున 615 మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ శిక్షణ తరగతుల వల్ల చిన్నచిన్న మరమ్మత్తులు చేసుకోవటం, నీటి నాణ్యత, కరెంటు ఓల్టేజీ, సమస్యలు పరిష్కారం అవడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి సరఫరా చేయటానికి వీలు పడుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ షేక్ పాషా, డిఈలు శ్రీనివాస్, సుచరిత, ఎంపీడీవో యాదగిరి, ఎంపీ ఓ హరి శంకర్ గౌడ్ గ్రామ మంచినీటి సరఫరా సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

